RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registrar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :72 ‖ హైదరాబాద్ ‖ శనివారం, ఏప్రిల్ 19, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని

- పసిఫిక్ దీవి తువాలులో తొలి ఏటీఎం కేంద్రం ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి స్వయంగా హాజరైన ప్రధాని ఫెలెటి టెయో
- దేశ చరిత్రలో ఇది కీలక మైలురాయి అని వెల్లడి
- సముద్ర మట్టం పెరుగుదలతో దేశం కనుమరుగయ్యే ప్రమాదం
- సంస్కృతి పరిరక్షణకు డిజిటల్ దేశంగా మారే ప్రయత్నాలు




2

## అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

- ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదు
- 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా
- ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు
- ఈడీ దాడులతో నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవు
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



2

# డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామి




- తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం
- హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం
- ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు
- టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ అభివృద్ధి కోసం నేర్చుకున్నానన్న రేవంత్ రెడ్డి
- భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తుని నిర్మించుదామని పిలుపు
- జపాన్ పర్యటనలో పలు దిగ్గజ కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం భేటీ

హైదరాబాద్

తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన టోక్యోలో నిర్వహించిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు.



మీరు పనులు చేయకపోతే..

## న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటర్




మీకు ఒక పార్టీ అండ కావాలి..

## ఇప్పుడు ఎవరు ప్రేమ కావాలి?

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- ప్రతీసారి ముస్లింలు, మజ్లీస్ మాత్రమే అంటూ కాలయాపన చేయడమే తప్పా రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం చేకూర్చారా
- కిషన్ రెడ్డి.. ఒక కిస్మత్ రెడ్డి అంటూ సెటైర్లు
- బలం లేనప్పుడు పోటీకి దిగి మిగతా పార్టీలపై ఎందుకు విమర్శలు చేస్తున్నారు
- 'ప్రతీ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ అండతో గెలుస్తారు. కిషన్ రెడ్డి రాజకీయ జీవితంలో తెలంగాణ కు పైసా రూపాయి లాభం అయినా జరిగిందా?

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ప్రతీసారి ముస్లిం లు, మజ్లీస్ మాత్రమే అంటూ కాలయాపన చేయడమే తప్పా రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం చేకూర్చారా - మిగతా3లో



## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?

- క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం!
- ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం

2

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

- హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం
- అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- నగరంలో జలమయమైన రహదారులు
- నగర కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు





వారు బెయిల్ తెచ్చుకున్న

## నిందితులు

- నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేసేందుకు డూప్లికేట్ గాంధీ కుటుంబం చేసిన కుట్ర
- యూపీఏ హయాంలోనే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి
- అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ
- రాహుల్ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఫోర్త్ సిటీకి చెందిన 50 వేల కోట్ల ఆస్తులను కాజేసే కుట్ర
- కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

వివరాలు 3లో..



## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

- విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పదాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలి
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

# మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటే
- ఎంఐఎంకు ఆ పార్టీలు జీ హుజూరంటున్నాయి : కిషన్ రెడ్డి
- ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయి
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి
- మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదు



హైదరాబాద్

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి - మిగతా3లో

# సంపాదకీయం

## విద్యార్థులకు వేసవి సెలవులు ఓ సదవకాశం

వేసవికాలం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఒక విశిష్టమైన సమయం. వేసవిలో పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులకు స్వేచ్ఛ లభిస్తుంది. అదే సమయంలో తల్లిదండ్రులకు తమ పిల్లలతో సమయం గడపడానికి, వారి భవిష్యత్తును ఆలోచించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసవి సెలవులు విద్యార్థులకు విశ్రాంతిని, వినోదాన్ని, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశాన్ని అందిస్తాయి. అయితే, తల్లిదండ్రులకు ఈ సమయం తమ పిల్లల అభివృద్ధిలో కీలకమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాలను ఈ సెలవుల కోసం పెట్టుకోవాలి. నేను ఈ సెలవుల్లో ఏమి నేర్చుకోవాలి? నేను కొత్తగా ఏమి అభివృద్ధి చేసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానాల శోధనలో ఉండాలి. సెలవులు ముగిసే సరికి ఒక మంచి మార్పు రావాలి. అది జ్ఞానంలో కావొచ్చు, నైపుణ్యంలో కావొచ్చు లేదా వ్యక్తిత్వ వికాశంలో కావొచ్చు. వేసవి సెలవులు విద్యార్థులకు ఒక బహుమతి. సంవత్సరం పొడవునా అధ్యయన ఒత్తిడి, హెూం వర్క్, పరీక్షలతో బిజీగా గడిపే విద్యార్థులకు ఈ సెలవులు విశ్రాంతిని అందిస్తాయి. ఈ సమయంలో వారు తమ ఆసక్తులను అన్వేషించవచ్చు. కొత్త హాబీలను అభివృద్ధి చేసుకోవచ్చు, స్నేహితులతో సమయం గడపవచ్చు. ఉదాహరణకు, కొందరు విద్యార్థులు ఈ సమయంలో సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి కళలను నేర్చుకుంటారు, మరికొందరు క్రీడలలో పాల్గొంటారు. జట్టుగా కలిసి ప్రాజెక్టు చేయడం, సైంటిఫిక్ ఎగ్జిబిషన్లు సిద్ధం చేసుకోవడం, ఆన్‌లైన్ కోర్సుల ద్వారా కొత్త పరిజ్ఞానం పొందడం, ఈ డిజిటల్ యుగంలో కోడింగ్, గ్రాఫిక్ డిజైన్ కంటెంట్ రైటింగ్‌లపై పట్టు సాధించవచ్చు. ఈ కార్యకలాపాలు వారి సృజనాత్మకతను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. అదే సమయంలో వేసవికాలం విద్యార్థులకు విద్యాపరమైన లక్ష్యాలను సమీక్షించడానికి, బలహీనమైన అంశాలను మెరుగుపరచుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకు, గణితంలో బలహీనంగా ఉన్న విద్యార్థి వేసవికాలంలో ట్యూషన్‌లో చేరి తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు. అదే విధంగా సైన్స్‌లో బొమ్మ లు గీయడం నేర్చుకోవడం, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యానాలు పెంచుకోవడం. ఫ్రెంచ్, జెర్మనీ లాంగ్వేజ్‌లను నేర్చుకోవడం మంచిది. వేసవి సెలవులు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు. విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తల్లిదండ్రుల పాత్రచాలా కీలకం. తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన మార్గదర్శనం అందించాలి. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా, ఉత్పాదక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. ఉదాహరణకు, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ఒక రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించవచ్చు. ఇందులో అధ్యయనం, ఆటలు, విశ్రాంతి సమతుల్యంగా ఉండేలా చూడవచ్చు. అదనంగా, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి సమయం గడపడం ద్వారా వారి మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఒక చిన్న పర్యటనకు వెళ్లడం, గ్రామీణ ప్రాంతాలను సందర్శించడం వంటివి పిల్లలకు కొత్త అనుభవాలను అందిస్తాయి. తల్లిదండ్రులు వేసవి కాలంలో పిల్లలకు కొత్త నైపుణ్యాలను నేర్పించడంలో కూడా పాలుపంచుకోవచ్చు. ఉదాహరణకు, ఒక తండ్రి తన పిల్లలకు సైకిల్ నడపడం లేదా చెక్క పనిని నేర్పవచ్చు, పొలాలు, ప్రకృతి అంశాలు. అదే విధంగా తల్లి వంట, కుట్టు వంటి జీవన నైపుణ్యాలను నేర్పవచ్చు. ఇటువంటి కార్యకలాపాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని, స్వావలంబనను పెంపొందిస్తాయి. అదనంగా తల్లిదండ్రులు పిల్లలను సామాజిక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు, స్థానిక సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా పిల్లలు సామాజిక బాధ్యతను నేర్చుకుంటారు. వేసవి కాలంలో ఒక సమస్య ఏమిటంటే, కొందరు విద్యార్థులు సెలవుల సమయాన్ని ఎక్కువగా మొబైల్ ఫోన్‌లు, వీడియో గేమ్‌లతో గడపడం. ఇది వారి ఆరోగ్యంపై, మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తల్లిదండ్రులు స్క్రీన్ టైమ్‌ను పరిమితం చేయాలి, పిల్లలను బహిరంగ కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. అదనంగా, పిల్లలకు పుస్తకాలు చదవడం, రాత పనులు అలవాటు చేయడం ద్వారా వారి జ్ఞానాన్ని, ఊహాశక్తిని పెంపొందించవచ్చు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి చదవడం ద్వారా ఈ అలవాటును మరింత ఆసక్తికరంగా మార్చవచ్చు.

మరోవైపు, వేసవికాలం తల్లిదండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి అనువైన సమయం. ఈ సమయంలో వారు పిల్లలతో వారి కెరీర్ లక్ష్యాల గురించి చర్చించవచ్చు. వారి ఆసక్తులను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, ఒక విద్యార్థి వైద్యరంగంలో ఆసక్తి చూపితే, తల్లిదండ్రులు అతన్ని స్థానిక ఆసుపత్రిలో స్వచ్ఛంద సేవకుడిగా చేర్చవచ్చు. తద్వారా అతను ఆ రంగం గురించి ఆచరణాత్మక జ్ఞానం పొందవచ్చు. పిల్లలను ఒంటరిగా ఈతలకు పంపకూడదు, బైక్ రైడింగ్ చేయించకూడదు, అనవసరమైన విషయాలకు స్నేహితులతో తిరగనీయకూడదు. ఈ విషయాలపట్ల తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాలి. పిల్లలకు సరైన మార్గదర్శనం అందించడం ద్వారా పిల్లలకు వారి శారీరక, మానసిక, విద్యాపరమైన అభివృద్ధితో పాటు మరుపురాని అనుభవాలను వారు మూటగట్టుకుంటారు.

# మధ్యాహ్న భోజనం' ఆకలి తీర్చేలా వుండాలి..

రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేద విద్యార్థులకు ఉచితంగా డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజనం అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. తద్వారా హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్ రేటు తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, సామాజిక సమానత్వం అంశాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడం ద్వారా, పేదరికం వల్ల చదువు మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరిలో ఏపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.29.39 కోట్లు, వచ్చే ఏడాదికి రూ.85.84 కోట్ల బడ్జెట్‌ని కేటాయించింది. అయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు ఆచరణలో ఎంతవరకు నెరవేరుతున్నాయో తెలుసు కోవడానికి పీపుల్స్ పల్స్ రీసర్చ్ సంస్థ చేసిన అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని 48 కాలేజీల్లో 1200 శాంపిల్స్‌తో సర్వే నిర్వహించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 7 వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, తల్లిదండ్రులతో తగిన నిష్పత్తిలో చర్చించి సమగ్ర నివేదిక తయారు చేసింది. సర్వే ప్రకారం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన తర్వాత హాజరు 15 శాతం పెరిగినట్లు తేలింది. "మా అమ్మాయి ఇంట్లో తినకపోయినా కాలేజీలో తింటుందని నమ్మకం" అని శ్రీకాకుళంలో ఓ తల్లి చెప్పింది. కానీ, ఆమె నమ్మకానికి తగ్గట్టుగా కాలేజీలో భోజనం ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పథకానికి మొదటి పెద్ద సమస్య నిధుల కొరత! ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఒక్కో విద్యార్థి భోజనానికి కేటాయించిన రూ.14.50 ధర దేనికీ సరిపోదు. మార్కెట్లో ప్రస్తుత ధరలు చూస్తే, కూరగాయలు కిలో రూ.40-50, నూనె లీటర్ రూ.130, గ్యాస్ సిలిండర్ రూ.1000 వరకు ఉన్నాయి. ఈ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమేనా? అందుకే, కూరలు నీళ్లలా, అన్నం మెత్తగా ఉంటోంది. ఈ నేపథ్యంలో 61.2 శాతం మంది విద్యార్థులు ఇక్కడ తింటున్నామని, 32.5 శాతం మంది అప్పుడప్పుడు తింటామని, 1.3 శాతం మంది అసలు తినడం లేదని చెప్పారు."అన్నం చూస్తే ఆకలి పోతోంది, గుడ్డు తప్ప ఏదీ తినలేను" అని కడపలో రమేష్ అనే విద్యార్థి అన్నాడు. అంటే పరిస్థితి ఎలా ఉందో అంచనాకు రావొచ్చు. "ఈ డబ్బుతో కూరలు కొనడమే కష్టం, రుచిగా వండడం ఎలా?" అని వంట సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. పైగా వంట సిబ్బందికి నెలకు కేవలం రూ.3000 జీతం, అది కూడా ఆరు నెలల బకాయిలు చెల్లించలేదు. గ్యాస్ సిలండర్‌కి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని, అప్పులు తెచ్చి వండుతున్నామని చెప్తున్నారు. కాబట్టి, పిండి కొద్దీ రొట్టె అన్న సామెతలాగా పథకానికి తగిన నిధులు కేటాయించకుండా ఆశించిన లక్ష్యాలు చేరుకోవడం సాధ్యం కాదనేది స్పష్టం. రెండో సమస్య జీవో 40లో స్పష్టత లేకపోవడం. సమీప పాఠశాలల్లో వండి కాలేజీలకు తెస్తున్న ఆహారానికి రవాణా ఖర్చులు, పోషకాహార పరిమాణం, తనిఖీ విధానాల గురించి ఈ జీవోలో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీంతో పాటు అక్షయ పాత్ర, ఇతర స్వచ్ఛంద సంస్థలు సెంట్రలైజ్డ్ కిచెన్ల నుంచి సరఫరా చేసే ఆహారం కాలేజీకి చేరేసరికి చల్లారిపోతోంది. ప్రతి రోజూ గుడ్డు, ఒకేరకమైన రుచి కలిగిన కూరలు వస్తుండటంతో 66.5 శాతం మంది విద్యార్థులు మెనూలో మార్పులు చేయాలని కోరుకుంటున్నారు. ఒకేరకమైన కూరలు చూస్తే విసుగు వస్తోందని, పండ్లు, రాగి జావ ఇస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుతున్నారు. మెనూను కూడా సరిగ్గా పాటించడం లేదని విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఏకాభిప్రాయంగా చెప్పారు. ఈ గందరగోళం వల్ల విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. 31.4 శాతం కాలేజీల్లో తాగునీరు సరిగా లేదు. 32 శాతం కాలేజీల్లో కూర్చొని తినడానికి సరైన స్థలం లేదు. చాలా చోట్ల నేలపైనే కూర్చుని తినాల్సి వస్తోంది. శుభ్రత, తాగునీరు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పథకంలో మరో ప్రధాన సమస్య పర్యవేక్షణ లోపం. 79.8 శాతం మంది విద్యార్థులు తమ కాలేజీల్లో ఎలాంటి తనిఖీలు జరగడం లేదని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పథకం ప్రారంభించిన రోజు హడావిడి చేశారు తప్ప ఆ తర్వాత పట్టించుకోలేదని చెప్పారు. భోజనం విషయంలో తమ సమస్యలను చెప్పుకోవడానికి విద్యార్థులకు కనీసం ఫిర్యాదు చేసే వ్యవస్థ కూడా లేదు. ఈ పథకం విజయవంతం కావాలంటే ప్రభుత్వం మరింత చిత్తశుద్ధి చూపాలి. ఒక్కో విద్యార్థికి కనీసం రూ.30 కేటాయించి, సన్న బియ్యం, స్థానిక రుచులతో నాణ్యమైన భోజనం అందించాలి. మహిళా సంఘాల ద్వారా కాలేజీల్లోనే వంట వండించడం వల్ల ఆహారం వేడిగా, తాజాగా ఉంటుంది. తమిళనాడులో ఈ విధానం విజయవంతమైంది. ఆకస్మిక తనిఖీలు, టోల్‌ఫ్రీ నంబర్‌తో ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ, సోషల్ ఆడిట్లతో పర్యవేక్షణ బలోపేతం చేయాలి. రాష్ట్ర స్థాయి సలహా కమిటీ, కాలేజీ స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేయాలి. డైనింగ్ హాళ్లు, తాగునీరు సౌకర్యాల కోసం స్థానిక దాతలను, సంస్థలను ప్రోత్సహించాలి. కేరళలో స్థానిక సంస్థలు ఇలా సహకరిస్తున్నాయి. వంట సిబ్బందికి నెలకు రూ.10,000 జీతం, శిక్షణ, యూనిఫామ్, సకాలంలో బకాయిలు చెల్లించాలి. వారానికోసారి పోషకాహారం గురించి అవగాహన కల్పించాలి. మెనూలో పండ్లు, రాగి జావ, పప్పు రకాలు, పండ్లు జోడిరచి పోషక విలువలు పెంచాలి. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారికి చదువుపై ఆసక్తిని పెంచుతుంది. ఈ పథకం డొక్కా సీతమ్మ పేరుప్రతిష్టలను పెంచేలా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలవాలి. పథకంలోని లోపాలను సరిదిద్దితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది.

# నిధుల కొరతతో నీరసిస్తున్న వర్శిటీలు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం దేశంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు, వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. దేశంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని, ప్రతిష్ఠను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికీ ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్శిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్‌లో కనీసం రూ. 1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేవని విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి.

ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ విధంగా అరకొరా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.

# జీవపరిణామ సిద్ధాంతకర్త

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలం ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి – అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 – ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది. డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్ఠించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్ఠివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823– 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునే అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిధ్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్ధించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం. చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పదమైంది. సృష్ఠి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ..

-బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం.
- పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ..
- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.



మేడిపల్లి ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్ ని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచి
కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్ల బంద్ అయినాయి...కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దెవా చేశారు.

కేసీఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు, వెంకట్,యాసారం మహేష్,జోగిరెడ్డి,శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వి సి కె తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా అంబాల అనిల్ కుమార్ నియామకం.

తమిళనాడు చిదంబరం ఎంపీ పార్లమెంటు సభ్యులు తోల్ తిరుమవళవన్ ఆధ్వర్యంలో .
పార్టీలో చేరిన అంబాల అనిల్ కుమార్ లీడర్..



భూపాలపల్లి ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): . జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం అంకుశాపురం / సోమనపల్లి గ్రామానికి సంబంధించిన అంబాల అనిల్ కుమార్ యూత్ యవజన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.వి సి కె విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన రాష్ట్ర అధ్యక్షుడిగా అంబాల అనిల్ కుమార్ ను లీడర్ తిరుమవళవన్ నిన్న నియమించారు. యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పోరాడాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు సాగాలని బహుజన రాజ్యాధికారం సాధించే పోరాటంలో ముందుకు సాగాలని ఈ భారత దేశంలో ప్రజలందరికీ స్వేచ్ఛను సమానత్వాన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే పోరాటంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సామ్రాజ్యాన్ని నిర్మించడం కోసం ఉద్యమించాలని తలైవర్ పార్లమెంటు సభ్యులు తోల్ తిరుమవళవన్ సూచించారు. వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా జీలుకర శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు .మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు అంబాల అనిల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు .నా మీద నమ్మకం తో యూత్ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు ఇచ్చిన వి సి కె పార్టీ జాతీయ అధ్యక్షులు తమిళనాడు చిదంబరం ఎంపీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తోల్ తిరుమవళవన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు జై భీమ్ తెలియజేస్తున్నాను అదేవిధంగా నేను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవ్వడానికి అవకాశం ఇచ్చిన వి సి కె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జీలుకర శ్రీనివాస్ కి అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు నడుస్తున్న వి సి కె పార్టీ ఆస్థాన కవి రచయిత సింగర్ ప్రముఖ బహుజన వాగ్గేయకారులు మచ్చ దేవేందర్ గారికి వి సి కె పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుపెల్లి ఆనంద్ కి మరియు వి సి కె పార్టీ కార్యకర్తల అందరికీ పేరుపేరునా ఉద్యమ జై భీములు తెలియజేస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# మనుబోతులగడ్డ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్షోత్సవాలు.

చంటి పిల్లలకు అక్షర అభ్యాసం.
అంగన్వాడీ టీచర్ తేజావత్ కవిత.



ఖానాపురం ఏప్రిల్ 17 వుదయం ప్రతినిధి.మండలంలోని మనుబోతులగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా చంటి పిల్లలకు అక్షర అభ్యాసం చేయించినట్లు అంగన్వాడీ టీచర్ తేజవత్ కవిత తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్షోత్సవా లను నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ పోషణ పక్షోత్సవంలో భాగంగా గురువారం అంగన్వాడి కేంద్రం పరిధిలోని చంటి పిల్లలకు అక్షర అభ్యాసంను పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, అశోక్ వెంకట్ రెడ్డి ల చేతుల మీదుగా చంటి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినట్లు అంగన్వాడీ టీచర్ తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలను వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త దేవేంద్ర, అంగన్వాడి ఆయా తేజవత్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు బాలింతలు శిరీష, లత, ఉమా, శాంతమ్మ, పవిత్ర, లింగమ్మ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఐడియల్ కిచెన్ ని ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో చంద్రకాంత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఐడియల్ కిచెన్" ప్రారంభోత్సవ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ హాజరై రిబ్బన్ కట్ చేసి కిచెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ ఐడియల్ కిచెన్ యజమాని చంద్రకాంత్ ని, ఆయన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ప్రారంభమైన ఈ కిచెన్ విజయవంతంగా, అభివృద్ధి చెందుతూ కొనసాగాలని, ఇలాంటి మరిన్ని కిచెన్స్ ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి,కుర్ర శ్రీకాంత్ గౌడ్, బుచ్చి యాదవ్, గడ్డం రాంరెడ్డి,యాసారం మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మధుకర్ మరియు రాజారాజు, కొల్తూరి సాయి,మద్ది కిషోర్,సక్రు నాయక్, స్థానిక కాలనీ వాసులు, ఐడియల్ కిచెన్ సిబ్బంది,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ కదిలి రజితోత్సవ సభను విజయవంతం చేయాలి.

రజితోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ.
ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్.



ఖానాపురం ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎల్కతుర్తి వద్ద బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ కదిలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల అనుసారం మండలంలోని అశోక్ నగర్, చిలకమ్మతండ, అయోధ్యనగర్ గ్రామలలోని బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ సన్నాక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ పాల్గొని బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను నాయకులు కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించే రజితోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయలతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మహిళలకు రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చ యాదగిరి రావు,పిన్నపరెడ్డి తిరుపతిరెడ్డి, జినుక వెంకటయ్య, గోవిందు రాంబాబు, జినుకల సురేష్, గోవిందు రవి, అంగరేకుల నాగరాజ్, బసనబోయిన యాకయ్య, ముచ్చ శ్రీనివాస్, నోముల నరేష్, ఊడుగుల విష్ణు, ముద్దంగుల సంపత్, ఊడుగుల రాజు యాదవ్ , బండోజ్ లాలు, మక్కా విజయ్, నీలారపు రమేష్, సురేష్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ మాదిరిగా భూదార్... ప్రయోజనాలు ఇలా...



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) ఆధార్ కార్డుతో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే రైతులకు సంబంధించిన భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టనుంది భూదార్ తో కలిగే ప్రయోజనాలను ప్రజల సమాచారం కోసం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు భూ కమతాలకు విశిష్ట సంఖ్య కేటాయించడం అంటే భూమికి ప్రత్యేక గుర్తింపు నివ్వడం ఇది భూ యజమాని స్థానం విస్తీర్ణం మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది భూమి ఉపయోగాన్ని నిర్ధారించవచ్చు ఆక్రమణలను అక్రమ కట్టడాలను నివారించడానికి సహాయపడుతుంది విశిష్ట గుర్తింపు సంఖ్యల వల్ల భూములను బ్యాంకింగ్ భీమా వ్యవస్థలతో అనుసంధానం చేయవచ్చు భూ యజమాని హక్కులను తేలికగా గుర్తించవచ్చు దీని వల్ల భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం వుంటుంది భూ వివరాలను డిజిటల్ రూపంలో నిల్వ చేయడం సులభతరం అవుతుందని హరి అశోక్ కుమార్ వివరించారు

# నేడు ముదిరాజ్ సంఘం నాయకుల ముఖ్య సమావేశం

జడ్చర్ల, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ ముదిరాజ్ భవనంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నటువంటి ఈ సమావేశానికి అన్ని గ్రామాల ముదిరాజ్ లు, మత్స్యకారులు హాజరైనారు. గ్రామాలలో ఉన్న మత్స్యకారులకు భవనాలు మరియు ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి సంబంధించిన సలహాలు,
సూచనలు ఇవ్వాలని ముదిరాజ్ సంఘం నాయకులు సంజీవ్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



మధిర ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)ఖమ్మం మేత్రాసనం, బయ్యారం విచారణలో పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే) సందర్భంగా బయ్యారం విచారణ గురువులు ఫాదర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సిలువ మార్గం మరియు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను, పొందిన పాటులను గూర్చి తెలియజేస్తు మడుపల్లి ఆర్.సి.యం చర్చి నుండి బయ్యారం ఆర్.సి.యం చర్చి వరకు సిలువను మోస్తూ, సిలువను ఆరాధిస్తూ, ప్రదర్శనగా బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు.ఏసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు, క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ, క్రీస్తును ఆరాధిస్తు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ, సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు.

ఈ సిలువ మార్గంలో బయ్యారం విచారణ పరిధిలో గల బయ్యారం,మడుపల్లి, దేశినేనిపాలెం,మహాదేవపురం, ఇల్లూరు, అల్లీనగరం, గోవిందాపురం గ్రామాల దీక్షాపరులు, సంఘస్తులు, సంఘ కాపరులు చిలకబత్తిని కిరణ్, చిలకబత్తిని కళ్యాణ్, గుంజా సునిల్ , విశ్వాసులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళన

నాగార్జునసాగర్, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని వ్యవసా మార్కెట్ యార్డ్ ఎదుట కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై శుక్రవారం ధాన్యం రైతులు ధర్నా నిర్వహించారు. మ్యాచర్ పేరుతో క్వింటాల్ కు ఐదు నుంచి ఆరు కిలోల వరకు కోత పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ధర్నాతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# పద్మశ్రీ వన జీవి రామయ్య ను ఆదర్శంగా తీసుకుని వీరి విరి గా మొక్కలు నాటాలి

పద్మశ్రీ అవార్డు గ్రహిత వనజీవి రామయ్యకి హరిత నివాళులు
వన ప్రేమి-జన ప్రేమి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య



కొత్తగూడ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి ): పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు వీరి విరిగా మొక్కలు నాటాలని వనప్రేమి - జన ప్రేమి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్సాం సాంబయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో వన ప్రేమి - జన ప్రేమి స్వచ్ఛంద సేవా సంఘం, అటవీ శాఖ పర్యావరణ ప్రేమికుల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత వన జీవి రామయ్య కి హరిత నివాళులు అర్పిస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం అంగడి సెంటర్ లోని భారీ వృక్షానికి వనజీవి రామయ్య చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ వనజీవి రామయ్య మన మధ్యలో లేకపోయినా ఆయన పర్యావరణానికి కోటికి పైగా వృక్షాలను నాటి భూమిమీద ఉన్న సమస్త జీవకోటికి ఆదర్శ ప్రాయుడు అయ్యాడని అన్నారు.భవిష్యత్ తరాలకు ఆయన హరిత పితామహుడు అయ్యాడని భూమి మీద ఉన్న పశు పక్ష్యాధులకు తోబుట్టువు అయ్యాడని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరు పద్మశ్రీ వన జీవి రామయ్య జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని మొక్కలను విరివిగా పెంచి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అతడు పర్యావరణానికి చేసిన సేవను గుర్తించి ఏకో పార్కులకు పద్మ శ్రీ వన జీవి రామయ్య నామకరణం చేయాలనీ అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై వన జీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు.అతని జీవిత చరిత్రను పాఠ్యంశాలలో చేర్చినట్లయితే విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణం, మొక్కల పెంపకం పైన ఆసక్తి కనబరిచి ఫ్లోరా, ఫౌన పట్ల జాలి, దయ కలిగి ఉంటారని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపు నిచ్చాడు. ఈ కార్యక్రమం లో కొత్త గూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, సాదిరెడ్డి పల్లి పాఠ శాల హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్ పర్యావరణ ప్రేమికులు మంకిడి ఉపేందర్, గట్టి సమ్మయ్య, జోగా సంపత్, ఈసం సమ్మయ్య, పత్తిపాక వెంకన్న చారి, పూనెం సందీప్,ఏంపల్లి రమేష్,అటవీ శాఖ బృందం రాకేష్, అశోక్, రవి, రమేష్, భాగ్య, రజిని, లక్ష్మీ, వసుమతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అమ్మ ఫౌండేషన్, గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



మధిర ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)19 తేదీన శనివారం ఉదయం 9 గంటలకు మధిరలో టీవీఎం హైస్కూల్లో మెగా హెల్త్ క్యాంపు ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రారంభిస్తారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణంలో ప్రజల సౌకర్యార్థం గ్రేస్ హాస్పిటల్ హైదరాబాద్, మరియు అమ్మ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హెల్త్ క్యాంపులో గుండెకు సంబంధించి షుగర్ కి సంబంధించిన అన్ని టెస్టులు ఉచితంగా చేయబడును. ఉచితంగా మందులు కూడా ఇవ్వబడును. మధిర మండల, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్, కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభ్యున్నతికి భరోసా కల్పిస్తున్న కేజీబీవీలు

- కస్తూర్బాలో నేటి నుంచి ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు
- అమ్మాయిల వ్యక్తిత్వ వికాసానికి బాటలు











నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18(ప్రుదయం ప్రతినిధి) అమ్మాయిల ఉన్నత విద్యకు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ విద్యాలయాలు బాలికలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందిస్తూ, బాలికల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయి. పేదరికం లేదా ఇతర కారణాల వల్ల చదువు మానేసిన బాలికలకు కేజీబీవీలు ఉన్నత విద్యకు సురక్షితమైన రహదారులుగా మారుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మరింత బలోపేతం చేసేందుకు నేటి నుంచి ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

6 నుండి 9వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు గురువారంతో ముగియడంతో శుక్రవారం నుండి ఈ నెల 23వ తేదీ బుధవారం ఈ విద్యా సంవత్సరం చివరి రోజు వరకు వారం రోజుల పాటు బాలికలకు రోజుకో కార్యక్రమం నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, అన్ని కేజీబీవీలో శుక్రవారం నుండి ప్రారంభించారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మొత్తం 4000 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. చదువుతోపాటు సంస్కృతిక, యోగసాధన, వ్యక్తిగత నైపుణ్యాల వంటి కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నారు. ఆరు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ఉపాధ్యాయినిలకు దిశా నిర్దేశం చేశారు. మొదటి రోజు శుక్రవారం కార్యక్రమాల ప్రణాళికపై సమావేశం నిర్వహించి, విద్యార్థినులను సమాయత్తం పూర్తి చేశారు.

రెండో రోజు శనివారం బాలికలకు నచ్చిన, ఇష్టమైన కథలను తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో రాయడం, చదవడం చేయిస్తారు.

మూడో రోజు ఆదివారం విద్యార్థినులు స్పోకెన్ ఇంగ్లిషు, పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమం కింద తమను తాము పరిచయం చేసుకోవడంతోపాటు తల్లిదండ్రులను పరిచయం చేయడం చేస్తారు. నాలుగో రోజు సోమవారం అమ్మానాన్నలకు తెలిసేలా విద్యార్దినులు ఆకాంక్షలను చదివి వినిపించడం, తల్లిదండ్రుల ఆకాంక్షలను తెలుసుకుంటారు. అయిదో రోజు మంగళవారం ఇప్పటి వరకు కేజీబీవీల్లో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారి స్పూర్తిగా థలు, ఆత్మగౌరవ కార్యకలాపాలు గురించి ఉపాధ్యాయినులు వినిపిస్తారు. ఆరో రోజు బుధవారం జీవిత నైపుణ్యాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తారు. సురక్షితమైన, బాధ్యతయుతమైన ప్రవర్తన బాల్య వివాహాలపై స్కిట్ల రూపంలో అవగాహన కార్యక్రమంతో పాటు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తారు. అదే రోజు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థినుల చదువుల్లోని ప్రగతిని వివరిస్తారు. ఈ విద్యా సంవత్సరం ముగింపు పలుకుతూ 24వ తేదీ నుండి వేసవి సెలవులను ప్రకటిస్తారు.

**బాలికల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం....**

జిల్లాలోని కేజీబీవీల బాలికల సమయం వృథా గాకుండా, రోజూ నిర్వహించే కార్యక్రమాలు వారి అభ్యున్నతికి బాటలు వేసేలా ఉన్నాయి. స్వతహాగా వారు స్పూర్తి పొందేలా, మిగిలిన విద్యార్థినుల స్ఫూర్తిగాథలతో వారు ముందుకు నడిచేలా కార్యక్రమాలు ఉంటున్నాయి.

ఇవి ప్రవేశాల పెంపుతో పాటు, సమాజంలో బాలికలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా కూడా ఉపయోగపడనున్నాయి.

శోభారాణి, జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారిణి నాగర్ కర్నూల్ అమ్మాయిల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలాకేజీబీవీలో బాలికలను చదువులపై ఆసక్తిని పెంచడంతోపాటు, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు బాలికలకు ఇలాంటి కార్యక్రమాలు ఇంతగానో ఉపయోగపడతాయి. పాఠశాల స్థాయిలోనే ప్రతి అంశాన్ని తెలుసుకోవడం ద్వారా బాలికలు జీవితంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం నేర్చుకోవాలనే తపన ఆసక్తి పెంపొందుతుంది.

# ఇండియన్ ఆయిల్ కు స్కోచ్ గోల్డ్ అవార్డు

## - ఎక్స్ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు..



హైదరాబాద్, ఏప్రిల్ 18, 2025: ఇండియన్ ఆయిల్ ప్రముఖ ఎక్స్ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - బిజినెస్ ప్రాసెస్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో స్కోచ్ గోల్డ్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారాన్ని వందో స్కోచ్ సమ్మిట్ సందర్భంగా స్కోచ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీర్ కోచర్ ఇండియన్ ఆయిల్ బృందానికి అందజేశారు. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ పరిష్కారాలు అందించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇచ్చారు. ఫ్లీట్ ఆపరేటర్ల కోసం రూపొందించిన ఈ ప్రోగ్రామ్ ఇంధన నిర్వహణను సురక్షితంగా, సులభంగా, పారదర్శకంగా చేసే సాంకేతిక వేదికగా విస్తరించింది. ఎక్స్ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా లక్షలాది ఫ్లీట్ ఆపరేటర్లకు విశ్వసనీయ పరిష్కారంగా కొనసాగుతోంది. రియల్ టైమ్ నియంత్రణ, అదనపు లాభాలు, వినియోగంలో పారదర్శకత తదితర లక్షణాలు ఈ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలలో ఒకటిగా స్కోచ్ అవార్డులు నిలిచాయి. ఇవి పాలన, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, సామాజిక రంగాల్లో విశిష్టతను గౌరవిస్తాయి. ఇండియన్ ఆయిల్ ఎంపిక నియమిత దశల మూల్యాంకన ప్రక్రియలోని చివరి ప్రవేశ ప్రదర్శన మార్చి 11, 2025న జరిగింది. ఈ సంవత్సరం ఈ అవార్డుల కోసం ప్రముఖ బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, సాంకేతిక కంపెనీలు, ప్రైవేట్ రంగ సంస్థలు పాల్గొన్నాయి.

# యువత సేవాభావం అలవర్చుకోవాలి...

## ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శన...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రుదయం ప్రతినిధి) పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని శుక్రవారం జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సందర్శించారు ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ హోమ్ ఎయిడ్ హెల్త్ టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ యువకులతో ముచ్చటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారన్నారు శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి నాయకులు కోల శ్రీనివాస్ డాక్టర్ మహేందర్ బాబు మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్ నాగేందర్ చిరంజీవి వనిత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టిన మధిర కాంగ్రెస్ నాయకులు





మధిర ఏప్రిల్ 18 (ప్రుదయం ప్రతినిధి) ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండలం మల్లవరం రొంపి మల్ల గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను రెండో రోజు విజయవంతంగాచేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బాల సౌజన్య , మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు విధ్వంసకరమైనటువంటి పాలన ఈ దేశానికి అవసరం లేదని భారతదేశం స్వతంత్రం రావడం కొరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు ఎంతోమంది వీరులను కోల్పోయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చేపట్టడంజరిగిందని ఆనాటి ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆ తరువాత ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్ ల వంటి వారు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టడం అలీన విధానం గరీబీ హటావో పారిశ్రామికీకరణ వ్యవసాయ విధానాలతో దేశంలో ఉన్న పేదరికం తరిమే విధంగా వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల్లో అభివృద్ధిని చేపడితే మతతత్వ పార్టీలు అటువంటి పనులు చేయకుండా ఈరోజు కేవలం మతం ముసుగులో విభజించి పాలించు అనే విధంగా గాంధీని చంపిన గాడ్సేని పూజిస్తున్న అసలైన సంఘవిద్రోహులు దేశభక్తి లేనటువంటివారు ఇటువంటి విధానాలు పాటించేవారు మాత్రమేనని వారికి అధికారమే పరమావిది గా హిందూ ముస్లింల మధ్య హిందూ క్రిస్టియన్ల మధ్య మత ఘర్షణలో ఆందోళనలు రేగే విధంగా కాషాయ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అటువంటి విధానాలు ఈ సమాజానికి పెను ప్రమాదమని , దేశాన్ని సమైక్యంగా ఉంచే లౌకికత్వం ఫెడరల్ విధానాన్ని పాటించే కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇవ్వగలుగుతుందని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుని సమాజానికి ఎటువంటి పరిపాలన అవసరమో ఆ విధంగా అందిస్తామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





మధిర ఏప్రిల్ 18 (ప్రుదయం ప్రతినిధి)మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డి ఆర్ డి ఏ, పిడి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, ఈ నిద్ర, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సి ఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

అందోల్ , ఏప్రిల్17(ప్రుదయం ప్రతినిధి): భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా అల్లాదుర్గ మండలంలోని చేవెళ్ల గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు కాని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తహసీల్దార్ , సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి,తహసీల్దార్ మల్లయ్య ,కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శేషా రెడ్డి, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్క పేదవాడికి ఇంద్రమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి: పరస రాంబాబు



వేంసూర్ ఏప్రిల్ 18 (ప్రుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు పరసా రాంబాబు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో వాళ్ల కార్యకర్తలకు ఇంద్రమ్మ ఇల్లు కట్టపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేంసూర్ మండలానికి 453 ఇల్లు సాంక్షన్ కాగా అందులో 130 ఇళ్ళను పునాదులు ప్రారంభించడం జరిగింది ఇవాళ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దోచి పెట్టే ప్రయత్నం జరుగుతా ఉంది ఈ ఇందిరమ్మ కమిటీ ఎవరైతే ఉన్నారో వారందరూ కూడా గ్రామసభల ద్వారా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఈ ఇళ్ళు మంజూరు చేసే విధంగా అధికారులు చూడాలని గతంలో ఎవరైతే సాంక్షన్ అయిన 453 లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారందరినీ కూడా పరిగణలకు తీసుకొని ప్రతి ఒక్క పేదవాడికి ఈ ఇళ్ళు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ఇందిరమ్మ కమిటీ వారు ప్రభుత్వ అధికారులు కూడా ఆ దిశగా ఆ ఇల్లు మంజూరు చేసే విధంగా చూడాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు .

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం**



వెల్దండ ఏప్రిల్ 17 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో కల్వకుర్తి వెంకటరమణ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది డాక్టర్ వీరమల్ల శరత్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వైద్య శిబిరంలో వివిధ వ్యాధులకు గురైన నాలుగు వందల మంది రోగులకు డాక్టర్ శరత్ ,వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు మారుమూల గ్రామీణ గ్రామీణ ప్రాంతమైన అజిలాపూర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అంతకుముందు డాక్టర్ వీరమల్ల శరత్ జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శిబిరంలో ఆసుపత్రి యాజమాన్యం వీరమల్ల వెంకటస్వామి, మేనేజర్ ఆంజనేయులు, ఫిజియోథెరపీ డాక్టర్ నాగరాజు, నాయకులు మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి వాస తిరుపతయ్య, వాసా అరుణ్, తోపాటు పలువురు పాల్గొన్నారు

# 11వ నెలలో అడుగు పెట్టబోతున్న ఎస్ విక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

**అవ్వ తాత మాజీ ఎంపీపీ శ్యామల రాజారెడ్డి**



(గద్వాల ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంనీకి చెందిన సీనియర్ సీడ్ ఆర్గనైజర్ సౌజన్య భరత్ రెడ్డి దంపతుల మొట్టమొదటి ముద్దుల కుమారుడు పదవనెల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి ఆశీస్సులతో ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎస్ విక్ రెడ్డికి అవ్వ తాతలు శుభాశీస్సులు ధీర్ఘాయుష్మాన్ భవ! 11 వ నెల శుభాకాంక్షలు తెలియజేశారు.

# మదీనా మస్జిద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ముజాహిద్ ఖాన్ ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మదీనా మస్జిద్ కమిటీ అధ్యక్షుడగా ముజాహిద్ ఖాన్ ను ఎన్నుకున్నారు కమిటీ ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మదీనా మస్జిద్ ఆవరణలో ముస్లిం సోదరులు నూతన కమిటీని ఎన్నుకున్నారు దానిలో భాగంగా అధ్యక్షునిగా ఎండి ముజాహిద్ ఖాన్, ఉపాధ్యక్షులు, ఎండి షఫీ ఖాన్, షంషీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, సంయుక్త కార్యదర్శి, మొహమ్మద్ అహ్మద్, కోశ అధికారిగా అస్రార్ ఖురేషి, కార్యవర్గ సభ్యులుగా, షేక్ నసీం, మొహమ్మద్ అలిమ్, మహమ్మద్ అల్తాఫ్, మొహమ్మద్ యాకూబ్, మహమ్మద్ అలీమ్ ఎన్నుకున్నారు ముఖ్య సలహాదారులుగా, అన్సార్ ఖురైషి, మొహమ్మద్ కరీం ఖాన్, ఎండి



మసూద్ అలీ.లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు ముజాహిద్ ఖాన్ మాట్లాడుతూ మస్జిద్ సేవకు ఎన్నుకోవడం అల్లాహ్ ఇచ్చిన వరమని, కార్యవర్గం అంతా మస్జిద్ తో పాటు ముస్లింల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు సహాయ శక్తుల కృషి చేస్తాం అని ముస్లిం సోదరులందరికీ కమిటీ తరపున అధ్యక్షులు ముజాహిద్ ఖాన్ తోపాటు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..!





ధర్మసాగర్, ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) : గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో ధర్మసాగర్ సెయింట్ అంతోని దేవాలయము ఫాదర్ కే జోసెఫ్ మాట్లాడుతూ ఈరోజు యావత్ ప్రపంచం అంతా గుడ్ ఫ్రైడే, పవిత్ర శుక్రవారంను కొనియాడుచున్నారు. ధర్మసాగర్ బస్టాండ్ నుండి ధర్మసాగర్ చెరువు సహాయ మాత కొండ వరకు ఏసు పొందిన శ్రమలను, సిలువపాటులను, 14 స్థలాలు స్మరిస్తూ, పాటలు పాడుతూ ,ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సిల్వ మార్గంలో పాల్గొ ని సహాయమాత కొండను చేరు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంతులు గంగారపు కమలాకర్, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులు నిరసన.

**మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ వక్ఫ్ సవరణ చట్టం 2025 ను కేంద్రప్రభుత్వం తక్షణవే ఉపసంహరించుకోవాలని, కోరుతూ..డోర్నకల్ పట్టణంలో ముస్లిం సోదరులు శుక్రవారం ఉస్మానియా మస్జీద్, లో నమాజు అనంతరం శాంతియుతంగా జాతీయ జెండా తో నిరసన వ్యక్తం చేశారు .. ఈ సందర్భంగా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా, మాట్లాడుతూ.. రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం, అని, వక్ఫ్ కు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని, ఇది అశాస్త్రియం అని ఆయన విమర్శించారు..దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పెద్ద తప్పిదం చేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజం



కు , దేశ రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని వారు దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్ట విరుద్ధమని వారు విమర్శించారు..

. కావాలని కేంద్ర ప్రభుత్వం ముస్లింలపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు దయచేసి రేపటి తరాలకు ముస్లిం బిడ్డలు బ్రతికే పరిస్థితి లేదని భావోద్వేగానికి గురయ్యారు..ఈ కార్యక్రమంలో మత గురువు ఆఫీజ్ సుల్తానా , మసీద్ కమిటీ అధ్యక్షులు సలీం పాషా, ఎస్కే గౌస్, అబ్దుల్లా, సర్వర్, నవాబ్, అఖిల్ ఉల్లా, హేమంత్, ఫరీద్, మున్నా, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు

ఏప్రిల్ 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో జలగం యువసేన ఆధ్వర్యంలో జన హృదయ నేత మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జలగం అభిమానులు చినశెట్టి శశి రావుల శ్రీనివాసరావు, మాట్లాడుతూ శాసనసభ్యులుగా ఉన్నటైంలో తుడుం దెబ్బతో దమ్మపేట మండలంలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నటైంలో ప్రత్యేకమైన బెటాలియన్ ఏర్పాటు చేసి రైతులకు చాలా మేలు చేశారని అదేవిధంగా అశ్వరావుపేట లో పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతులకు ఎంతో మేలు చేశారని ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న రాజకీయాలకు అప్పుడు ఉన్న రాజకీయాలకు రాజకీయ నాయకులు ప్రజలను ఎలా పరిపాలించాలన్నది జలగం వెంకట్రావును చూసి నేర్చుకోవాలని వారన్నారు



అదేవిధంగా రాబోయే రోజుల్లో వెంకటరావు తిరిగి రాజకీయాల్లో మరిన్ని పదవులు అధిరోహించి పేద ప్రజలకు ఎంతో మేలు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జలగం వెంకట్రావు అభిమానులు చీకటి మురళి, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, కోటగిరి రామకృష్ణ, అత్తులూరి వెంకటరామారావు, దారా యుగంధర్, చిన్న శెట్టి శశి, బోయిన రామకృష్ణ,మహాదేవ చారి,తాళ్ళ వెంకటేశ్వరావు, బజ్జూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను విస్మరించిన రేవంత్ సర్కారు

**– మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా తెలంగాణను రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రులు ఎమ్మెల్యేలు దోచుక తింటున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మూనవత్ నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ .కాంగ్రెస్ హామీలకు నమ్మి ప్రజలు గెలిపిస్తే ఒక్క హామీ పూర్తి చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యే లు అందరు అసంతృప్తి తోనే ఉన్నారనారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కోల్పోతుందో తెలియదన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలకు మోసపోయామని ప్రజలుమదనపడుతున్నారన్నారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు కూలుతుందో తెలువదని, వాళ్లలో వాళ్లకే పడటం లేదని అన్నారు.రేవంత్ రెడ్డి ఓ పచ్చి అబద్దాల కోరు అని, రాబోయే



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఇచ్చిన హామీల నెరవేర్చకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. మహిళలకు 2500రూపాయలు, 4000 రూపాయల పెన్షన్, తులం బంగారం తోపాటు అనేక హామీలను ఇచ్చారని ప్రజలు మోసపోయి నమ్మి ఓటు వేశారని దానికిప్రస్తుతంబాధపడుతున్నారని అన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలివస్తున్నారు. 27న జరిగే రజతోత్సవ సభలో ప్రజలుస్వచ్ఛందంగాతరలివస్తున్నారని, సభను చూసిన తర్వాత అయినా ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ ఈ సందర్భంగా 27న జరిగే రజతోత్సవ సభ వాల్పోస్టర్లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ (బిఆర్ఎస్ జిల్లా నాయకులు) పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జి నుగు అనిమిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, వివిధ గ్రామాల ఇన్చార్జీలు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ప్రారంభమైన శ్రీమద్భాగవత సప్తాహజ్ఞానయజ్ఞం





జన్నారం, ఏప్రిల్ 18(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని శ్రీ జక్కు లచ్చవ్వ బుచ్చయ్య ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీమద్భాగవత సప్తహ జ్ఞాన యజ్ఞం ప్రారంభించారు.శుక్రవారం రోజున ఉదయం ప్రవచకులు బుర్ర భాస్కర శర్మ, భాగవత భక్తబృందం ఆధ్వర్యంలో ఈ సప్తాహజ్ఞాన యజ్ఞాన్ని ప్రారంభించారు.ఏప్రిల్ 18నుండి 24 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సప్తహ జ్ఞాన యజ్ఞం ఉంటుందని అందరు పాల్గొనాలని భాగవత భక్త బృందం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ



జన్నారం, ఏప్రిల్ 18(వుదయం విలేకరి) ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం వైద్య సిబ్బంది సూచించారు.మండల ప్రభుత్వ వైద్యాధికారి ఆదేశాల మేరకు వారు జన్నారం మండలంలోని వెంకటాపూర్,నర్సింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిశారు.కూలీలు వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరము, నీరసంగా అనిపించిన వెంటనే తగిన మందులు వాడాలని సూచించారు.అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ టి.రాంబాబు, హెల్త్ అసిస్టెంట్ టీ.పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్, ఏప్రిల్ 18(వుదయం విలేకరి) రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు కోరారు.శుక్రవారం జన్నారం మండలంలోని ఇంధనపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్మాలని రైతులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ పాక్స్ చైర్మన్ రవి,మండల కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్,గుర్రం మోహన్ రెడ్డి,అజ్మీర్ నందు,ముత్యం సతీష్,సయ్యద్ ఇసాక్,అల్లం వెంకట రాజం,కంటెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా గుడ్ ఫ్రైడే

**గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించిన క్రైస్తవ పెద్దలు**

**భక్తి పారవశ్య%శీ% మధ్య అలరించిన పాటలు**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎంబి చర్చ్ లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.

ఈ సందర్భంగా చర్చిలో ముందుగా పాటలను స్తుతించి ఆరాధించి దేవున్ని మహిమను వివరించారు.అనంతరం ప్రభువైన ఏసుక్రీస్తు వారు సిలువ వేయబడ్డ సమయంలో పలికిన ఏడు మాటలను ఎంబి చర్చ్ పెద్దలు ఒక్కో మాట ఒక్కొక్కరు వివరించారు.మొదటి మాట గురించి హుల్దా శ్రవణ్ విపులేకరించి చెప్పారు. తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము. లూకా 23:34 అనే మాట గురించి వివరించారు.పవిత్ర బైబిల్ లోని లూకా 23:43 వాక్యాన్నిరెండవ మాటనేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందని నిశ్చయంగా నీతో చెప్పుచున్నాను. అనే మాట గురించి బుచ్చయ్య వివరించారు.పవిత్ర బైబిల్ లోని 19:26,27 వాక్యాన్ని మూడో మాట అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహాను అనే సూక్తి గురించి విజయ్ కుమార్ గారు వివరించారు. పవిత్ర బైబిల్ లోని మత్తయి 27: 46వాక్యాన్ని నాలుగవ మాట నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి. అనే మాట గురించి గురించి %దీచీ%,సంపత్ కుమార్ వివరించారు.పవిత్ర బైబిల్ లోని యోహాను 19:28వాక్యాన్ని ఐదవ మాట

నేను దప్పి కనుచున్నాను.

పాస్టర్ %మా% భాస్కర్ వివరించారు.పవిత్ర బైబిల్ లోని యోహాను 19:30 వాక్యాన్ని సమాప్తమైనది. ఆరో మాటను గురించి ప్రవీణ్ వివరించారు.పవిత్ర బైబిల్ లోని లూకా 23:46 వాక్యాన్ని తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను.

ఏడవ మాట ను సునీత వివరించారు.అనంతరం ఎం బి చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ అందరికీ శుభ శుక్రవారపు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రార్ధనకు సుమారు 300 మంది క్రైస్తవులు హాజరయ్యారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

బోథ్, ఏప్రిల్17వుదయం ప్రతినిధి):కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ పంటలను విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు కౌట్ల (బి) లలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. క్వింటాళ్ళు మొక్కజొన్నకు కనీస మద్దతు ధర రూ. 3371 ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇందులో నాయకులు రాంనాథ్, నరేష్, రామ్ శంకర్, సాహెబ్ రావు లతోపాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## భూభారతి చట్టం అమలుతో అన్నివర్గాలలో ఆనందాలు

ఆదిలాబాద్, ఏప్రిల్17వుదయం ప్రతినిధి): భూభారతి చట్టం అమలులోకి వచ్చినందుకు వ్యవసాయ రైతులందరూ భూ యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి, డైరెక్టర్లు పోతారెడ్డి, సుభాష్ రెడ్డి, అహ్మద్ ముఖ్తార్, నాగోరావు తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు



వెల్దండ ఏప్రిల్ 18 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఫంక్షనల్ లో శుక్రవారం భాజపా క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరిఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై మరియు ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి రానున్న స్థానిక ఎన్నికలపై చర్చించారు భారతీయ జనతా పార్టీ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లపనిచేయాలని పిలుపునిచ్చారు

## దేవరపల్లి గ్రామంలో పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

జనగామ, ఏప్రిల్ 18(ఎ.ఎం.ఎస్): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరపల్లి గ్రామంలో శుక్రవారం పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన విగ్రహ దాతలు, అర్చకులు, విగ్రహ కమిటీ వారు టిఆర్ఎస్ మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ప్రతిష్టాపన గావించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

## ప్రధానిపై విషం చిమ్మే బదులు నిజాయితీ ఉంటే కోర్టులో తేల్చుకోవాలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధి ఉంటే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ దక్కన్ హెరాల్డ్ కేసులో కోర్టులో తేల్చుకోవాలి తప్పా కార్యకర్తలను ఉసిగొల్పి ఇడి ముందు ఆందోళన చేసి ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉత్తముల పై ఉమ్మివేస్తే అది తమ ముఖం పైనే పడుతుందని గ్రహించాలని అన్నారు.కాంగ్రెస్ కు నిజంగా రాజ్యాంగంపై కోర్టులపై నమ్మకం ఉంటే ఇలా చౌకబారు ఆందోళనలు చేయరని అన్నారు.కానీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగానికి కాంగ్రెస్ నేతలు తూట్లు పొడుస్తున్నారాని మండిపడ్డారు.ఆర్ ఎస్ ఎస్ ను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధిస్తే రాజ్యాంగ బద్దంగా కోర్టుకు వెళ్లి విజయం సాధించారని అన్నారు.కానీ కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే రాజ్యాంగ బద్దంగా కోర్టుకు వెళ్లి పునితులుగా బయటికి రావాలని డిమాండ్ చేశారు.లేక పోతే ప్రధానిని కేంద్ర మంత్రులను నోటికొచ్చినట్లు విమర్శిస్తే కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

## లిఫ్ట్ ఇచ్చి ,,

వెల్దండ ఏప్రిల్ 18 ( వు దయం ప్రతినిధి) మండలంలో ఊరికి దూరంగా ఉన్న ఓ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలికి లిఫ్ట్ ఇచ్చిన ద్విచక్ర వాను దారుడు ఉపాధ్యాయురాలు వెళ్లాల్సిన మార్గం గుండా వెళ్లకుండా వేరే మార్గం లోకి వాహనాన్ని వేగంగా తీసుకెళ్లాడు దీంతో అనుమానం భయా నికి గురైన మహిళ ఉపాధ్యాయురాలు కింద వాహనంపై నుండి దూకి గాయాల పాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వేగంగా వెళుతున్న వాహనంపై నుండి దూకడంతో ఆ ఉపాధ్యాయురాలు తీవ్రంగా గాయపడ్డారు లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడే ప్రయత్నం చేశాడా లేక నగలు,
నగదు కోసం చేశాడా అనే ప్రశ్న తలెత్తుతుంది పట్టపగలే మహిళా ఉపాధ్యాయురాలిని వక్రమార్గంలో తీసుకెళ్లడంపై పాఠశాల సహచర బృందంఆందోళన చెందుతున్నారు

## అనాథ పిల్లలకు దుబ్బాక సమర్ధ మహారాజ్ ఆర్థిక సహాయం



పాపన్నపేట, 18 ఏప్రిల్ ): తల్లిదండ్రులు లేని అనాథ పిల్లల పట్ల దుబ్బాక శ్రీ సద్గురు స్వామి సమర్ధ మహారాజ్ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు దుబ్బాక శ్రీ సద్గురు స్వామీ సమర్ధ మహారాజ్ శుక్రవారం రూ. 11,000/-ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆశ్రమ తరపున కొత్త విషాంత్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా విశాంత్ స్వామీ సమర్ధ మహారాజ్ ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, మధు సుధన్ చారి, పిల్లల మేనమామ కమలాకర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలం లో విద్యుత్ అంతరాయం

కాసిపేట ఏప్రిల్ 18 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలో శనివారం ఉదయం 09:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 11:30 నిమిషాల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు కొండాపూర్ పీడర్ 33 కేవి మరమ్మత్తులు చేవడుతున్నందున్న మండలంలోని అన్ని గ్రావమాలకు విద్యుత్ అంతరాయం
ఉంటుందని పేర్కొన్నారు

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



వెల్దండ ఏప్రిల్ 18 (వు దయం ప్రతినిధి) పరిధిలోని గుండాల గ్రామంలో ఎంబి నజరేత్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా. మానవుల పాప పరిహారార్థం ఏసుక్రీస్తు సిలువ వేయబడి శిలువపై ఆయన శ్రమలు అనుభవిస్తూ పలికిన ఏడు మాటలు ఏసుప్రభువు ను కొలిచారు.ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ జోసఫ్ గారు, సంఘస్తులు మున్నా, శ్యామ్ సన్, పీటర్, ప్రసాద్, యాదగిరి, రవికుమార్, సంధ్య, మీనా, బాలకిస్టమ్మా, రాణి తదితరులు పాల్గొన్నారు

## యూలర్ తెలంగాణాలో నెట్‌వర్క్‌ను విస్తరణ

–హైదరాబాద్‌లో మొదటి డీలర్‌షిప్ ప్రారంభం, భారత్‌లో 36వది
ప్రగతి కమర్షియల్స్‌తో భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఈవీ దత్తతను బలోపేతం



హైదరాబాద్, ఏప్రిల్ 17, 2025: దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల తయారీదారు అయిన యూలర్ మోటార్స్, తెలంగాణలో తమ తొలి డీలర్‌షిప్‌ను ప్రారంభించడం ద్వారా తమ ఉనికిని మరింతగా బలపర్చింది. ప్రగతి కమర్షియల్స్‌తో భాగస్వామ్యంలో ఉప్పల్‌లో ఈ కొత్త డీలర్ షిప్ను ప్రారంభించిన సందర్భంగా సంస్థ సేల్స్ , మొబిలిటీ వైస్ ప్రెసిడెంట్ వాణి రిఖీ మెహ్రా మాట్లాడుతూ ఇది దక్షిణ భారతదేశంలోని వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో యూలెర్ మోటార్స్ నిరంతర పెట్టుబడులకు సంకేతంగా ఉంది అని అన్నారు .
హైదరాబాద్ తన విస్తరిస్తున్న లాజిస్టిక్స్ కారిడార్లు, పరిశ్రమల సముదాయాలు, స్థిరమైన లాస్ట్ మైల్ డెలివరీకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా యూలెర్ మోటార్స్ ఒక కీలక వ్యూహాత్మక మార్కెట్‌గా ఉంది. ఈ కొత్త డీలర్‌షిప్ కూకట్‌పల్లి, బాలానగర్, సమీప రవాణా కేంద్రాలు వంటి అధిక డిమాండ్ జోన్లకు సేవలందించేందుకు అనుకూలంగా ఉందన్నారు.
ఈ డీలర్‌షిప్, యూలెర్ మోటార్స్ ప్రధాన వాణిజ్య ఈవీలైన హైలోడ్ ఇవి స్టార్మ్ ఈ వి అమ్మకాలను చేస్తుందన్నారు . ఇవి ఎ ఐ ఆదారిత థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు ఎ డి ఎ ఎస్ ఆధారిత భద్రతా సాంకేతికతను కలిగి ఉంటాయి, మా లక్ష్యం ప్రతి ఒక్కరికి స్థానిక వ్యాపారాలు నుండి పెద్ద పరిమాణపు ఫ్లీట్ ఆపరేటర్ల వరకు ప్రయోజనాన్ని అందించే ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలను అందించడమే." లక్ష్యం అని వాణి రిఖీ మెహ్రా అన్నారు.భారత్‌లో 36 డీలర్‌షిప్‌లతో యూలెర్ మోటార్స్ వేగవంతమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు 2026 నాటికి వాణిజ్య ఈవీ విభాగంలో ముఖ్యమైన మార్కెట్ వాటాను పొందడాన్ని లక్ష్యం అని ఆమె అన్నారు.

## కేటీఆర్ ప్రెస్ మీట్ లు పెట్టేది కేవలం,జోకర్ ముచ్చట్లు, ప్రభుత్వాన్ని నిందించడం కోసమే

**కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డ**



కల్వకుర్తి ఏప్రిల్ 18 (వు దయం ప్రతినిధి) బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రెస్ మీట్ కేవలం కాంగ్రెస్ పార్టీని మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం పనిగా పెట్టుకున్నాడు కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రం కాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి విమర్శించారు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చమని మాకు చెబుతున్నారని అనడం అహంకారపు మాటలు కేటీఆర్ కు నిదర్శనం, ఇలా అహంకారపు మాటలు మాట్లాడినందుకే అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు చిత్తుగా ఓడించారు, ఇలా నీ అహంకారపు మాటల వల్లనే మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్లో కనీసం అభ్యర్థులు లేక దిక్కులేని స్థితిలో ఉన్నారు మీరుఏప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మీరు విమర్శిస్తున్నారు కదా, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి అయ్యారు, నీకు దమ్ము, దైర్యం ఉంటే నువ్వు కూడా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురా. నీ పనికిమాలిన మాటలు నీ అహంకారపు మాటల వల్లనే బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుంది కచ్చితంగా, మీరు పదే పదే అధికారం మాదే అంటున్నారు కదా, కనీసం మీ పార్టీకి అభ్యర్థులు కూడా సరిగ్గా లేరు. అందుకే మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ కూడా చేయలేదు..బి ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఎన్నుకోబడిన ప్రభుత్వాన్నే కూలుస్తామంటూ మాట్లాడడం, ఎంత అహంకారవెూ ప్రజలు గమనిస్తున్నారు, ఓట్లు లేని సీట్లు లేని బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం అని అన్నారు

## రైతులను మోసం చేసిన అప్పి గౌడ్ పై చర్యలు తీసుకోవాలి

### బి కే ఎస్ రైతు సంఘం నాయకులు





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) వరి కొనుగోళ్ళ విషయంలో పలువురు రైతులను అప్పి గౌడ్ అనే వ్యక్తి మోసం చేసి డబ్బులు తీసుకున్నారని నారాయణపేట భారతీయ కిసాన్ సంగ్, కోయిలకొండ మండల రైతులు శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం పరిణిక రెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డికి, కోయిలకొండ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దామరగిద్ద మండలం వత్తు గుండ్ల గ్రామానికి చెందిన అప్పి గౌడ్ పలువురు రైతులను మోసం చేస్తూ వింజమూర్,సంగానోనిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఆరోపిస్తున్నారు.
వత్తుగుండ్ల గ్రామానికి చెందిన అప్పి గౌడ్ రైతుల దగ్గర వడ్లు కొని పైసలు ఇస్తానని చిట్టి వ్రాసి ఇచ్చి పైసలు ఇవ్వడం లేదు అని అందరికి ఇలాగే పైసలు ఇస్తానని చిట్టి వ్రాసి ఇస్తాడని తెలిపారు.కానీ పైసలు మాత్రం ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్న పైసలు ఇవ్వడం లేదని తెలిపారు.అంతేకాకుండా పైసలు ఇవ్వమని కోరితే మమ్మల్ని నానా బూతులు తిడుతూ కొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని రైతులు వాపోయారు.కోయిలకొండ మండలం ఒకటే కాకుండా నియోజకవర్గంలో ఉన్న పెద్ద మొత్తంలో రైతులను మోసం చేసిన వ్యక్తి అప్పి గౌడ్ అని రైతులు తెలిపారు. దాదాపు సుమారుగా 30 లక్షల రూపాయలు రైతులకు పైసలు ఇవ్వాల్సివుంది అని తెలిపారు.ఇక ముందు అతడికి ఎవరు కూడ ధాన్యం ఇవ్వొద్దని అలాగే మాలాగే ఎవరు మోసపోవద్దని కోరారు.వెంటనే మాకు పైసలు ఇప్పించి అతడిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బికేస్ నాయకులు వెంకటప్ప, నర్సింలు, కోయిలకొండ మండల రైతులు ఉన్నారు.

## రేపు సీనియర్ జర్నలిస్టు

### యడ్లపల్లి నాగరాజు సంతాపసభ



హైదరాబాద్,ఏప్రిల్17(వుదయం పతినిధి): హైదరాబాద్ లో దాదాపు మూడున్నర దశాబ్దాలు వివిధ పత్రికలు, టీవీ ఛానళ్ళలో రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, నిలువుటద్దం పత్రిక ఎడిటర్ కీర్తి శేషులు యడ్లపల్లి నాగరాజు సంతాపసభ ఈనెల 20వ తేదీ జరుగుతుందని సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య తెలిపారు. నాగరాజు మిత్ర బృందం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఈ సంతాపసభ
ఆదివారం ఉదయం 10.30 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న జరిగే సంతాప కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని, జర్నలిస్టులు తప్పకుండా పాల్గొని మన తోటి జర్నలిస్టు కీ.శే నాగరాజుకు సంతాపం తెలియజేస్తూ.. నివాళులు అర్పించాల్సిందిగా మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

## లక్షెట్టిపేట చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



లక్షెట్టిపేట, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగల్లో గుడ్‌ఫ్రైడే ఒకటి. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు లక్షెట్టిపేట సిఎస్ ఐ చర్చిలో ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ డేవిడ్ పాల్ మాట్లాడుతూ...సర్వ మానవాళి పాప క్షమాపణ కొరకే ఏసుప్రభు మరణించాడు అన్నారు. ప్రపంచ మానవాళి కి ఏసు బోధనలే మార్గమని అన్నారు. పాప క్షమాపణ నిమిత్తం దేవ దేవుడు మనిషి రూపంలో ఈ లోకానికి వచ్చి ప్రేమ , కరుణ , దయ, శాంతి, సమాధానం అందించడన్నారు. సమస్త మానవాళి కోసం తన రక్తాన్ని ధరపోశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ మామిడి ప్రసాద్, నక్క జాకబ్, బంటు పవన్, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకోవడానికి మంత్రాలయంకు బయలుదేరిన గద్వాల ఫుట్బాల్ అసోసియేషన్ క్రీడాకారులు



(గద్వాల ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గతంలో
ఫుట్బాల్ అసోసియేషన్ కావాలని మూడు సంవత్సరాల క్రితం మంత్రాలయంకు గద్వాల ఫుట్బాల్ అసోసియేషన్ క్రీడాకారులు సైకిల్ యాత్ర చేపట్టడం జరిగింది.. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దయవల్ల జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఏర్పడడంతో ఆ మొక్కు చెల్లించుకోవడానికి శుక్రవారం రోజు శ్రీ గుంటి చెన్నకేశవ స్వామి గుడి నుండి సీనియర్ క్రీడాకారుడు నరసింహులు ఆధ్వర్యంలో మంత్రాలయంకు సైకిల్ పై వెళ్లడం జరిగింది.. ముందుగా సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట రాములు, అసోసియేషన్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ సీనియర్ క్రీడకారులు ఇండికా శివ, విజయ్, జగన్ ,జయసింహ, ప్రశాంత్ ఎర్రవల్లి శీను, పాండు ,స్వామి ,హరి,రామకృష్ణ, ఉదయ్,తదితరులు ఉన్నారు..

## డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్

### పోలీసుల వినూత్న కార్యక్రమం




బెల్లంపల్లి, ఎప్రిల్18 (వుదయం ప్రతినిధి) సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు . తాండూర్ సీఐ కుమారస్వామి నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు . శుక్రవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు . బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చన్నారు . మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఈనెల 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు . యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చన్నారు . ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు . తాండూర్ మాదారం కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్ సౌజన్య గంగారాములు పాల్గొన్నారు

## ఘనంగా బేతాళ స్వామికి బండ్లు ఊరేగింపు



బేతాళ స్వామికి బండ్ల ఊరేగింపు

అందోల్ , ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): ఘనంగా బేతాళ స్వామి ఉత్సవాలు భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా అల్లాదుర్గం లో శ్రీ బేతాళ స్వామికి భక్తులు తమ తమ ఎడ్ల బండిలతో ఊరేగించారు. ఎడ్ల బండి తో ఊరేగింపుగా ఐదుసార్లు స్వామికి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి సమర్పించారు. కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకంతో ఈ బేతాళ స్వామికి ఎడ్లబండితో ప్రదక్షిణ అనవాయితీగా వస్తుంది. ఆయా గ్రామాల ప్రజలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర జహీరాబాద్ బీదర్ రంగారెడ్డి సంగారెడ్డి కామారెడ్డి మెదక్ జోగిపేట్ నుంచి వేల మంది తరలివచ్చారు. ఈ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి సిఐ రేణుక రెడ్డి పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) :
తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శుక్రవారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ డి.సి.సి. బ్యాంకు ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ %డ% కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

# కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ.



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం చెక్కుల పంపిణీ చేశారు ముందుగా భూపాలపల్లి నియోజకవర్గం లోని శాయంపేట మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట, పత్తిపాక గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి అక్రమాలు చేయకూడదని, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకూడదని సూచించారు. ఒకవేళ అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పండించిన వరి ధాన్యమునకు బోనస్ రూ. 500 ఇస్తున్నాము మరియు రుణమాఫీ చేసినాము అన్నారు. అనంతరం మండలంలోని రైతు వేదికలో పలు గ్రామాల కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్ 52 మంది లబ్దిదారులకు 52,06032 రూ. విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఎప్పటికప్పుడు లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులు...

## సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు స్వంత ఇంటి లో నుంచి గెంటివేయడం వృద్ధుల వసతి గృహాలు అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు సూచనలతో జిల్లా డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు ఈ సదస్సులో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు కౌన్సిలింగ్ ప్రతినిధులు పిసి హన్మంత్ రెడ్డి దిండిగాల విఠల్ ఎండి యాకూబ్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 29న ఆర్మూర్ ప్రజా సంఘాలు, గౌడ యువజన సంఘాల ర్యాలీ

బాన్సువాడ, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): జిల్లా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ కు విచ్చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పోటీ చేసిన అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గౌడ మహిళలపై అవమానకరంగా ప్రవర్తించిన విడీసీ దౌర్జన్యాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈనెల 29న చలో ఆర్మూర్ ప్రజా సంఘాలు, గౌడ యువజన సంఘాల తరపున పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విన్నవించారు.

# పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నర్సాపూర్, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో సాయంత్రం 6 గంటలకు వడగండ్ల వర్షంతో పిల్లుట్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. శుక్రవారం ఉదయం బాధిత రైతుల పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరి

సిద్దిపేట, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని సెక్టోరియల్ అధికారి రంగనాథ్, తదితరులు అన్నారు. కోహెడ మండలంలోని శనిగరం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి పదవీ విరమణ పొందగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం బాల్ రెడ్డి దంపతులను బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాలలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట, బెంగుళూరు గ్రామాలలోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థన మందిరాలలో శుక్రవారం పాస్టర్స్ జోసెఫ్ , ప్రకాష్ ,సురేష్ ల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసుక్రీస్తు సిలువలో పలికిన అతి ప్రాముఖ్యమైన 7 మాటలైన తండ్రి, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు కనుక వీరిని క్షమించుము,నీవు నాతో కూడా పరదేశులో ఉందువని నిచ్చయముగా నీతో చెప్పుచున్నాను,అమ్మ, ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి,నా దేవా నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి, నేను దప్పికొనుచున్నాను.సమాప్తమైనది. యోహాను తండ్రి,

నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అంటు ఏసుప్రభు సిలువలో పలికిన ఏడు మాటలను వివరిస్తూ క్రీస్తు సిలువ సందేశాన్ని అందించారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పలు గ్రామాల విశ్వాసులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి.!

## – హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు మరియు తల్లిదండ్రులు, పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్చిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఈగో లు వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని వీటిని సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలోకేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, సి.హెచ్. రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మోటివేటర్స్ శిక్షణ తరగతులు ప్రారంభం.!



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కమ్యూనిటీ మోటివేటర్స్ శిక్షణ తరగతులు ప్రారంభ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ హాజరయ్యారు. డీసీసీబీ వరంగల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహిస్తున్న కమ్యూనిటీ మోటివేటర్స్ శిక్షణ తరగతులకు నేతృత్వం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ సెక్రటరీ చిలుకమారి పంచాక్షరీ,హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బివి నిర్మలా గీతాంబ,న్యాయవాదులు,కమ్యూనిటీ మోటివేటర్స్ కె.బాలకృష్ణ,సీతాదేవి,ప్రముఖ మానసిక వైద్యులు ఎర్ర శ్రీధర్ రాజు లతో మర్యాదపూర్వకంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న ధీంబాయ్ టీవీ సీఈవో,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత. ఈ సందర్భంగా లీగల్ అంశాలపై కొద్దిసేపు చర్చించారు.

# ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

మహేశ్వరం, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణం, కల్వకుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 19. 50 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనారోగ్య బాధితులు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి.!

## – బోట్ల చక్రపాణి డిమాండ్



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ చౌరస్తాకు కూత వేటి దూరంలో ఉన్న ఇంద్రనగర్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి విమర్శించారు ఈరోజు ఇంద్ర నగర్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగలరు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారి దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ రెగ్యులర్ గా తీయకపోవడం డ్రైనేజీ వెడల్పు లేకపోవడంతో వర్షం వస్తే రెండు గంటల పాటు చెరువులను తలపించే లాగా కాలనీలు ఉన్నాయని వారన్నారు అలాగే సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు ఉన్న రోడ్లను ఎత్తు పెంచి డ్రైనేజీని వెడల్పు చేసి రెగ్యులర్గా డ్రైనేజీని తీయాలని వారి డిమాండ్ చేశారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న జరిగే ధర్నా కు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా మండల నాయకులు మంద మల్లేశం, ఒంటెల పావయ్య కాలనీవాసులు లక్ష్మీ రాధా అనిత వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.!

## – పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, ఏప్రిల్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 11 వ డివిజన్ లో ఎం.పి ల్యాడ్ నిధులతో 15 లక్షల రూపాయలతో రంగంపేట సిసి రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎం.పి. కడియం కావ్యాతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ

క్షుడు గన్నారపు సంగీత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, నాయకులు మహమ్మద్ సమద్, సయ్యద్ అజ్గర్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ ప్రసాద్, గన్నారపు కమల్, రమేష్, క్రాంతి, పవన్, మాలతి, సుభద్ర, మహేష్, నిర్మల, ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

చేవెళ్ల, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ దాఖలు చేసిన ఛార్జి షీట్ ను ఖండిస్తూ శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబాన్ని కేంద్రం రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రకు పాల్పడుతుందని, చార్జిషీట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

# మన గ్రోమోర్ సేవలను సద్వినియోగం చేసుకోండి

తాండూరు, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించే మన గ్రోమోర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో మన గ్రోమోర్ కేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులతో ఎందరో రైతులు నష్టపోతున్నారని, రైతుల వినతికి స్పందించి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణ పనులకు విరాళం...



మేట్ పల్లి ఏప్రిల్ 18 (వుదయం విలేఖరి) శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ పున్న నిర్మాణ పనుల కోసం మెట్పల్లి పట్టణ వ్యాపారవేత్త ఆడేపు శివకుమార్ రమా దంపతులు 1 లక్ష 55 వేల రూపాయలు విరాళంగా అందజేసి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పుణ నిర్మాణంలో మహారాజా పోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం సంకు ఆనంద్ గుంటుక గౌతమ్ అన్నం నాగరాజ్ భీమనాథ్ సత్యనారాయణ కోశాధికారి బేతు భాస్కర్ ద్యావనపల్లి గణేష్ వాసాల నరేష్ హన్మండ్లు వడ్డేపల్లి చిన్నయ్య రాంపల్లి శ్యామ్ చాట్ల గణేష్ ఆడెపు శివాజీ కట్కం గంగారం ఆడెపు రమణ గుంటుక శ్యామ్ బాన రవి గాజంగి శ్రీనివాస్ గుంటుక మహేష్ తుమ్మ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేడు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే

వెల్దండ ఏప్రిల్ 18 (వు దయం ప్రతినిధి) నేడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు రెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు విండో చైర్మన్ ఛైర్మెన్ జూపల్లి. భాస్కర్ రావు ఒక ప్రకటనలో తెలిపారుఇట్టి కార్యక్రమానికి సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, , రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు


# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి

నిజామాబాద్ అర్బన్,ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): శుక్రవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు జరిగిన రివ్యూ మీటింగ్ లో డా. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని కోరారు. సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్యాదాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమయపాలన పాటించాలని రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు.




# బిజినెస్





## టారిఫోన్మాదంతో అమెరికాకూ ముప్పే..

ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని స్వయంగా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ జోరోమ్ పావెల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరి కాకు తీవ్ర ముప్పేనని అన్నారు. చికాగోలో జరిగిన ఓ కార్యక్రమంలో పావెల్ మాట్లాడుతూ.. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకోనుందని హెచ్చరించారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై భారీ స్థాయిలో సుంకాలతో ట్రంప్ ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెర లేపారు. దీనివల్ల యుఎస్‌లోని కంపెనీలు, పరిశ్రమలపైనా పెను ప్రభావం పడనుండటంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై స్వదేశంలోనూ పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పావెల్ వ్యాఖ్యలకు మరింత విశేషం నెలకొంది. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని పావెల్ పేర్కొన్నారు. టారిఫ్‌లను ఇలా పెంచుకుంటూ పోతే ప్రజలు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అటు ఆర్థిక మాంద్యం కూడా మొదలవుతుందని విశ్లేషించారు. స్టాక్ మార్కెట్లు కూడా తీవ్ర ఊగిసలాటకు లోనవుతా యన్నారు. ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణ నియంత్రణ వంటి ఫెడ్ లక్ష్యాలకు ట్రంప్ సుంకాలు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై ఏప్రిల్ 2న ట్రంప్ అధిక సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వివిధ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత, అమెరికాలోనూ ఆందోళనలు చోటు చేసుకోవడంతో ట్రంప్ తన నిర్ణయాన్ని 90 రోజుల పాటు వాయిదా వేసుకున్నారు. చైనాపై మాత్రం భారీస్థాయిలో సుంకాలు పెంచుకుంటూ పోతున్నారు. రెండు అగ్రదేశాల మధ్య సుంకాల పోరు ప్రపంచ దేశాలను బెంబేలెత్తిస్తున్నాయి.

## అంచనాలను అందుకోలేని ఇన్ఫోసిస్

ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ గురువారం ప్రకటించిన ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోలేకపోయాయి. మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ.7,033 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదైన రూ.7,969 కోట్ల లాభంతో పోలిస్తే 11.7 శాతం తగ్గింది. క్యూ4లో కంపెనీ ఆదాయం మాత్రం 7.9 శాతం పెరిగి రూ.40,925 కోట్లకు చేరింది. గత ఏడాది మూడో త్రైమాసికంతో పోలిస్తే లాభం 3.3 శాతం పెరగగా.. ఆదాయం 2 శాతం తగ్గింది. కాగా, సమీక్షా కాలానికి సంస్థ నిర్వహణ లాభాల మార్జిన్ వార్షిక ప్రాతిపదికన 0.9 శాతం పెరగగా.. త్రైమాసిక ప్రాతిపదికన 0.3 శాతం తగ్గింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి లాభం 1.8్న వృద్ధితో రూ.26,713 కోట్లుగా, ఆదాయం 6.06 %ూవతీ% పెరుగుదలతో రూ.1,62,990 కోటులగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయం (స్థిర కరెన్సీ ఆధారిత) 0-3 శాతం శ్రేణిలో వృద్ధి చెందవచ్చని ఇన్ఫోసిస్ అంచనా వేసింది. నిర్వహణ మార్జిన్ 20-22 శాతం నమోదుకావచ్చు ని కంపెనీ భావిస్తోంది. కాగా, గడిచిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ వృద్ధిని 4..5-5 శాతంగా అంచనా వేసింది. క్యూ4లో కంపెనీకి ఆర్థిక సేవల రంగం నుంచి ఆదాయం 12.6 శాతం పెరగగా.. తయారీ రంగం నుంచి రెవెన్యూ 14 శాతం వృద్ధి చెందింది. ప్రాంతాలవారీగా చూస్తే, భారత మార్కెట్ నుంచి రాబడి 43.7 శాతం పుంజుకోగా.. యూరప్ రెవెన్యూ 15 శాతం




పెరిగింది. కంపెనీకి కీలక మార్కెట్ అయిన ఉత్తర అమెరికా నుంచి ఆదాయం 0.4 శాతం తగ్గింది.

గడిచిన క్వార్టర్‌లో 260 కోట్ల డాలర్ల విలువైన బడా డీల్స్‌ను కుదుర్చుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. దాంతో 2024-25 మొత్తానికి బడా ఆర్డర్ల విలువ 1,160 కోట్ల డాలర్లకు చేరుకుందని, అందులో 56 శాతం కొత్తవేనని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నగదు ప్రవాహం 410 కోట్ల డాలర్లకు పెరిగింది. కంపెనీ చరిత్రలోనే ఇది అత్యధికమని ఇన్ఫీ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రుజ్కా తెలిపారు. కంపెనీల కొనుగోలు: తాజాగా రెండు కంపెనీలను చేజిక్కించుకున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆస్ట్రేలియాకు చెందిన సైబర్ సెక్యూరిటీ సేవల సంస్థ 'ది మిస్సింగ్ లింక్'ను 9.8 కోట్ల ఆస్ట్రేలియన్ డాలర్లకు (సు మారు రూ.532 కోట్లు) కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. కాగా, అమెరికాలోని హ్యూస్టన్, టెక్సాస్ కేంద్రాలుగా కార్యకలాపాలు సాగిస్తున్న టెక్నాలజీ అండ్ బిజినెస్ కన్సల్టింగ్ కంపెనీ ఎంఆర్ఈ కన్సల్టింగ్‌ను సైతం 3.6 కోట్ల డాలర్లకు (దాదాపు రూ.307.4 కోట్లు) కొనుగోలు చేసేందుకు డీల్ కుదుర్చుకున్నట్లు ఇన్ఫీ వెల్లడించింది. ఈ జూన్ కల్లా పూర్తికానున్న ఈ రెండు డీల్స్.. పూర్తిగా నగదు రూపంలో జరగనున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.22 తుది డివిడెండ్ చెల్లించాలని ఇన్ఫోసిస్ బోర్డు ప్రతిపాదించింది. తుది డివిడెండ్‌తో కలిపి గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ చెల్లించే డివిడెండ్ 2023-24 చెల్లింపుల కంటే 13.2 శాతం అధికం. తుది డివిడెండ్ చెల్లింపుల ద్వారా కంపెనీ సహ-వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి 17 నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తికి రూ.3.3 కోట్లు లభించనున్నాయి.

## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన పసిడి ధరలు...

పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా



22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.

## నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు..



మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీ, జపాన్ కంటే పెద్దదిగా అవతరిస్తుందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు.. ఒక కార్యక్రమంలో ప్రసంగించిన సుబ్రహ్మణ్యం, భారతదేశం ప్రపంచానికి విద్యా కేంద్రంగా మారగలదని, మిగతావన్నీ పక్కన పెడితే దానికి ఉన్న ఏకైక అతిపెద్ద ప్రయోజనం దాని ప్రజాస్వామ్యమని అన్నారు. రాగల రోజుల్లో భారత్ హవా నడుస్తుందని వివరించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత పుంజుకుంటోంది.. ఇప్పటికే.. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా ఉన్న విషయం తెలిసిందే.. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, నిర్ణయాలతో మరింత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.. ఈ క్రమంలో నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీ, జపాన్ కంటే పెద్దదిగా మారుతుందని.. 2047 నాటికి రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన సుబ్రహ్మణ్యం.. భారతదేశం ప్రపంచానికి విద్యా కేంద్రంగా మారగలదని, మిగతావన్నీ పక్కన పెడితే దానికి ఉన్న ఏకైక అతిపెద్ద ప్రయోజనం దాని ప్రజాస్వామ్యమని అని వివరించారు. "ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి మనం నాల్గవ అతిపెద్దదిగా ఉంటాము. ఆ తర్వాత ఏడాది మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం" అని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మధ్య-ఆదాయ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్కువ-ఆదాయ దేశాల సమస్యలకు చాలా తేడా ఉందని నీతి ఆయోగ్ సీఈఓ గుర్తించారు.

"ఇది పేదలకు ఆహారం పెట్టడం లేదా దుస్తులు ధరించడం గురించి కాదని.. మీరు జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా ఎలా మారతారనే దాని గురించి" అంటూ వివరించారు. జనాభా తగ్గిపోయే పరిస్థితిని ప్రపంచం ఎప్పుడూ చూడలేదని సుబ్రహ్మణ్యం ఎత్తి చూపారు.

## టీసీఎస్, వియనై కీలక ఒప్పందం

టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం FY25లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ముంబై: టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం FY25 లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత




వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ఒక మిలియన్ టన్నుల మైలురాయిటాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం పెద్ద ఎత్తున నిర్మాణాలు, మెట్రోలు, విమానాశ్రయాలు, రైల్వేలతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి గిడ్డంగుల వంటి పారిశ్రామిక కార్యకలాపాల వరకు విస్తృత అనువర్తనాలను కలిగి ఉంది.

ఈ ఉత్పత్తులు వాహన, చమురు, గ్యాస్ రంగాలతో పాటు రూఫ్ షెడ్స్, గేట్ల వంటి రిటైల్ అవసరాలకు సేవలందిస్తాయి. ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ జనరేటివ్ ఏఐ కంపెనీలలో ఒకటిగా ఉన్న వియనై సిస్టమ్స్‌తో భాగస్వామ్యం ద్వారా, కస్టమర్లకు వియనై హిలా ప్లాట్‌ఫారమ్ ద్వారా డేటాతో సంభాషించే అవకాశాన్ని టీసీఎస్ కల్పిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్ సహజ భాషా సంభాషణలను అధునాతన డేటా విశ్లేషణలతో కలపడం ద్వారా, ఫైనాన్స్, సరఫరా గొలుసు, విక్రయాల రంగాలలో నిర్ణయాధికారాలకు సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే తక్షణ సమాధానాలను అందిస్తుంది. టీసీఎస్ సీఈవో, ఎండీ, కృతివాసన్ మాట్లాడుతూ.. "డేటాను సహజంగా, సులభంగా అర్థమయ్యేలా మార్చడం ఈ ఒప్పందం ఉద్దేశం. వియనైతో మా భాగస్వామ్యం ఈ కలను సాకారం చేస్తుంది. సీఎక్స్ఓలు తమ డేటాతో, వేగవంతమైన సమాధానాలు పొందగలరు. జనరేటివ్ ఏఐ వినియోగం ద్వారా, సంక్లిష్టతను తగ్గించి, మానవ కేంద్రీకృత విధానంతో వృద్ధి సాధించగలం" అని అన్నారు.

## త్వరలో కెనడాలో ఆర్థిక మాంద్యం..!




అమెరికా ప్రేరేపించిన వాణిజ్య యుద్ధం తమ దేశంలో తీవ్ర ప్రతికూలతలను చూపనుందని బ్యాంక్ ఆఫ్ కెనడా ఆందోళన వ్యక్తం చేసింది. అధిక టారిఫ్‌లతో నెలకొన్న తీవ్ర అనిశ్చితి కారణంగా ఈ ఏడాది ద్వితీయార్థంలో తమ దేశం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ట్రంప్ వాణిజ్య విధానాలతో కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుందని పేర్కొంది. కెనడాలో ద్రవ్యోల్బణం పెరగనుందని ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీయడం ద్వారా కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశించనుందని పేర్కొంది. మార్చి త్రైమాసికంలో జిడిపి 1.8 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. ఇంతక్రితం 2 శాతం వృద్ధి అంచనాతో పోల్చితే తక్కువేనని తెలిపింది. మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచించింది.

# జాతీయం – అంతర్జాతీయం



## 'ఇడి సమన్లు రాజకీయ ప్రతీకార చర్య'

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు రాజకీయ ప్రతీకార చర్యగా వ్యాపారవేత్త, ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు అణచివేసేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విచారణకు హాజరయ్యారు. ఆయన వెంట భార్య ప్రియాంకగాంధీ కూడా ఉన్నారు. వరుసగా మూడవ రోజు విచారణ కోసం ఇడి కార్యాలయానికి చేరుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. బిజెపియేతర పార్టీల నేతలు లక్ష్యంగా చర్చలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇడి నిష్పాక్షికత ఏముందని ప్రశ్నించారు. అన్యాయంపై తన పోరాటం కొనసాగుతుందని అన్నారు. గురుగ్రామ్ భూమి కేసులో రాబర్ట్‌వాద్రాకు ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. విచారణ కొనసాగుతోందని, తాను 2019లో సమాధానం ఇచ్చిన ప్రశ్నలనే తిరిగి అడిగారని అన్నారు. ఈ కేసులో బిజెపికి చెందిన మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు రెండుసార్లు క్లీన్‌చిట్ ఇచ్చారని గుర్తు చేశారు. మళ్లీ సమన్లతో వేధిస్తున్నారని అన్నారు.

## మంత్రి పొన్ముడిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయండి



చెన్నరు: శైవులు, వైష్ణవులు, మహిళలకు వ్యతిరేకంగా బహిరంగంగా అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు తమిళనాడు అటవీ శాఖ మంత్రి కె.పొన్ముడిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని మద్రాస్ హైకోర్టు గురువారం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఎన్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పొన్ముడిను మద్రాస్ హైకోర్టు నిర్దోషిగా విడుదల చేయడంపై జరుగుతున్న పునర్విచారణలో జడ్జి ఈ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పొన్ముడి ఇటీవల చేసిన ప్రసంగం వీడియోను జడ్జి ప్రస్తావించారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరైన సమావేశంలో కొన్ని మతాలకు వ్యతిరేకంగా మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ తరుపున హాజరైన అడ్వకేట్ జనరల్ పిఎస్ రామన్‌కు జడ్జి ఈ విషయాన్ని తెలిపారు. మంత్రి ప్రసంగంపై తమకు కూడా ఫిర్యాదులు వచ్చాయని అడ్వకేట్ జనరల్ అంగీకరించారు. దీంతో మంత్రికి వ్యతిరేకంగా పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని, లేకపోతే పోలీసులు కోర్టు ధిక్కార చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని జడ్జి హచ్చరించారు. అయితే ఒకటి కంటే ఎక్కువ ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయవద్దని తెలిపారు. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేశారు.

## భూమి వెలుపల కూడా జీవరాశి?

భూమికి వెలుపల కూడా ప్రాణి ఉందా? ఎక్కడ నిగూఢంగా దాగి ఉంది? అనే ప్రశ్నకు ఇప్పుడు కీలక సమాధానం దక్కింది. భూ బాహ్యంలో కూడా ప్రాణి ఉనికి ఉందనే విషయాన్ని తెలిపే అత్యంత కీలక , బలీయ ఆధారం ఒక్కటి అందుబాటులోకి వచ్చింది. జలచరాల నుంచి ఉత్పత్తి అయిన కణాలను భూమి వెలుపల గుర్తించారు. దీనితో ఇక సౌర వ్యవస్థకు వెలుపల కూడా ప్రాణి ఉందనే విషయం స్పష్టం అవుతోందని పరిశోధకులు తెలిపారు. అయితే సంబంధిత విషయంలో మరింతగా స్పష్టత రావల్సి ఉంటుంది. సౌర వ్యవస్థకు బాహ్య కక్షలో ఉండే గ్రహంలో ఈ జీవరాశి సంబంధిత సాక్ష్యాన్ని పరిశోధకులు పసికట్టారు. ఈ గ్రహాన్ని కె 2 18 బిగా వ్యవహరిస్తున్నారు, భూమితో పోలిస్తే ఈ గ్రహం ఎనిమిదన్నర రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఇంతకు ముందు కార్బన్ లక్షణపు కణాలైన మిథేన్, కార్బన్ డై ఆక్సైడ్ వంటివి ఇక్కడనే కనుగొన్నారు. ఇది జీవ పరిణామ క్రమంలో కీలక పరిణామం అయింది. ఇప్పుడు ప్రత్యేకతను సంతరించుకుని ఉన్న గ్రహం భూమికి 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇది స్టార్ కె2 18 చుట్టూ పరిభ్రమిస్తుంది. ఈ గ్రహం లోగుట్టు గురించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు పెద్ద ఎత్తున అధ్యయనం చేశారు. సమాచారాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన టెలిస్కోప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక్కడ లభ్యం అయిన పదార్థాలు, కణసముదాయం ఇంతకు ముందు ఎక్కడా లేని విధంగా ఉండటంతో దీనికి మరో ప్రాణి ఉనికికి సంబంధం ఉందనే కోణంలో ఈ అంశంపై మరింత సమగ్రంగా అధ్యయనం చేస్తున్నట్లు పరిశోధకులు తెలిపారు.

## 'వక్ఫ్'పై న్యాయ పోరాటం కొనసాగుతుంది

బీజేపీ ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీం కోర్టులో తమ న్యాయ పోరాటంపై విచారణ జరగుతుందని MP అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. వక్ఫ్ చట్టానికి సంబంధించిన కేసులో పూర్తి వివరాలతో కూడిన సమాచారం అందించడానికి.. అదనపు సమయం కావాలని కేంద్రం చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు గురువారం అంగీకరించదన్నారు. జాయింట్ కమిటీకి కేంద్రం చేసినా ఏ సవరణ కూడా ఆమోదం కాదని, అదే విధంగా లోక్ సభలో చర్చ సందర్భంగా.. వక్ఫ్ బిల్లు ఆమోదం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని స్పష్టం చేశానని ఆయన గుర్తు చేశారు. వక్ఫ్ బిల్లు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో సవాల్ చేశామని, ఇప్పుడు ఈ బిల్లుపై విచారణ జరుగుతుందన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వక్ఫ్ బిల్లు విషయంలో ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని సొలిటర్ జనరల్ కు కోర్టు ఆదేశాలిచ్చిందని MP అసదుద్దిన్ ఓవైసీ తెలియజేశారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తు మొత్తం 73 పిటిషన్లు కోర్టులో దాఖలు కాగా..గుజరాత్, యూపీ, మహారాష్ట్ర, అసోం తదితర రాష్ట్రాలు వక్ఫ్ బిల్లుకు మద్దతగా పిటిషన్లు దాఖలు చేశాయి. వక్ఫ్ బిల్లుపై విచారించే ముందు తమ వాదనలు వినాలని కేవియట్ పిటిషన్ వేసింది మోడీ ప్రభుత్వం.

అదేవిధంగా పిటిషనర్ల తరుపున సీనియర్ లాయర్ కపిల్ సింబల్ వాదిస్తుండగా, కేంద్రం తరుపున సొలిటర్ జనరల్ వాదనలువిన్పించారు. తాజాగా జరిగిన విచారణలో ఇరువైపు వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం..తదుపరి విచారణను మే15కు వాయిదా వేసింది.


## మణిపూర్ మాజీ సిఎం ఆడియో క్లిప్‌పై ఫోరెన్సిక్ నివేదిక సిద్ధం !



న్యూఢిల్లీ : రాష్ట్రంలో జాతుల మధ్య చెలరేగిన హింసాకాండలో మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పాత్ర వున్నట్లు ఆరోపిస్తూ లీకైన ఆడియో క్లిప్పుల విశ్వసనీయతను నిర్ధారించే ఫోరెన్సిక్ నివేదిక సిద్ధమైందని కేంద్రం గురువారం సుప్రీం కోర్టుకు తెలియజేసింది. త్వరలోనే సీల్డ్ కవర్‌లో దాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది చెప్పిన అంశాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ పరిగణనలోకి తీసుకుంది. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (కెఓహెచ్‌యుఆర్) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మే 5కు వాయిదా వేసింది. ఫోరెన్సిక్ ల్యాబ్ నుండి అందిన ఈ నివేదికను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందచేసి, వాయిదా కూడా కోరతారని న్యాయవాది తెలిపారు. నాయకత్వ మార్పు కోసం డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర బిజెపిలో గొడవలు చెలరేగిన తరుణంలో ఫిబ్రవరి 9న బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ అల్లర్లలో సింగ్ పాత్రపై కోర్టు పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు జరగాలని కెఓహెచ్‌యుఆర్ కోరుతోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో నెమ్మదిగా పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. అందువల్ల ఈ అంశాన్ని ప్రస్తుతానికి వాయిదా వేద్దామని సిజెఐ వ్యాఖ్యానించారు. తర్వాత ఈ కేసును విచారించేది సుప్రీం కోర్టా లేక హైకోర్టు అనేది నిర్ణయిస్తానని సిజెఐ చెప్పారు. ఆయన మాటలతో సొలిసిటర్ జనరల్ ఏకీభవించారు. ఆ ఆడియోలోని గొంతు 93శాతం ముఖ్యమంత్రిదేనని ట్రూత్‌ల్యాబ్ నిర్ధారించిందని కుకీల తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు.

## 2026 నాటికి నక్సలిజం ఇక చరిత్రే



నక్సలైట్లు కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్నట్టు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31 వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారని ఆయన పేర్కొన్నారు. నక్సల్స్‌ను రూపు మాపడంలో సీఆర్పీఎఫ్ వెన్నుముకగా నిలిచినట్టు ఆయన చెప్పారు. మధ్య ప్రదేశ్ లోని నీముచ్ జిల్లాలో గురువారం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన రైజింగ్‌డే ఫంక్షన్ జరిగింది.

ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలైట్లను ఏరివేయడంలో సీఏపీఎఫ్ తోపాటు సీఆర్పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ ( కోబ్రా) యూనిట్, భద్రతా దళాల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్నంది. గెరిల్లా, జంగిల్ యుద్ధాల్లో ఆ దళం ఆరితేరి ఉందని, నక్సల్స్‌ను ఎదుర్కోవడంలో కోబ్రా దళం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోందన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 400 ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను ఏర్పాటు చేసినట్టు షా వెల్లడించారు. దీనివల్లే ఈ ప్రాంతాల్లో హింస తగ్గిందన్నారు. సుమారు 70 శాతం హింస తగ్గినట్టు చెప్పారు. ఇప్పుడు చివరిదశకు చేరుకున్నట్టు చెప్పారు. దేశ భద్రత కోసం సీఆర్పీబఫ్ చేసిన సేవలు అసాధారణమైనవని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడటం లోనైనా, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పాలన్నా, నక్సలైట్లను ఎదుర్కోవాలన్నా, సీఆర్పీఎఫ్ చేస్తున్న పోరాటం అసామాన్యమైందన్నారు. ప్రతి అచీవ్‌మెంట్‌లో సీఆర్పీఎఫ్ జవాన్ల పాత్ర కీలకంగా ఉన్నట్టు చెప్పారు. వాస్తవానికి ప్రతి ఏడాది మార్చి 19న సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950 లో ఈ రోజునే కేంద్ర హెూం మంత్రి వల్లభాయ్ పటేల్ జెండాను దళానికి అందజేశారు. అయితే ఈ ఏడాది సంబరాలను పొడిగించిన నేపథ్యంలో ఏప్రిల్ 17న పరేడ్ నిర్వహించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై కుర్చీ వేసుకొని రీల్.. కట్ చేస్తే..

బెంగళూరు: సోషల్‌మీడియా వాడకం రోజురోజుకీ మితిమీరి పోతోంది. పాపులారిటీ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా భయంకరమైన ఫీట్లు చేస్తున్నారు. తాజాగా బెంగళూరులో ఓ కుర్రాడు కూడా అలాంటి పని చేశాడు. నడిరోడ్డుపై కుర్చీ వేసుకొని.. టీ తాగుతూ రీల్ చేశాడు. కట్ చేస్తే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు.బెంగళూరులోని మగడి రోడ్డులో ఏప్రిల్ 12వ తేదీన ఓ యువకుడు రోడ్డుపై కుర్చీలో కూర్చొని టీ తాగుడూ రీల్ చేశాడు. పక్కనుండి వాహనాలు వెళ్తున్నా.. అతను పట్టించుకోలేదు. అలాగే వీడియో తీసి.. దాన్ని ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. దీంతో ఈ వీడియో వైరల్ అయింది. ఆ వీడియో పోలీసుల కంటపడటంతో అతన్ని వెతికి అరెస్ట్ చేశారు. ట్రాఫిక్‌లో ఇలాంటివి చేస్తే.. మీకు ప్రశంసలు కాదు.. జరిమానా పడుతుంది అంటూ అతన్ని అరెస్ట్ చేసిన వీడియోని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.



## 4900 మంది ఖైదీలకు మయన్మార్ క్షమాభిక్ష

బ్యాంకాక్: మయన్మార్ సాంప్రదాయ నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని దాదాపు 4,900మంది ఖైదీలకు మయన్మార్ మిలటరీ ప్రభుత్వ అధిపతి క్షమాభిక్ష ప్రకటించారని ప్రభుత్వ మీడియా తెలిపింది. సైనిక పాలన వ్యతిరేకిస్తు న్నందుకు ఎంతమంది రాజకీయ ఖైదీలు జైళ్లలో మగ్గుతున్నారో స్పష్టంగా తెలియ రాలేదు. పాలక మిలటరీ కౌన్సిల్ అధిపతి జనరల్ మిన్ ఆంగ్ హ్లాయింగ్ 4,893 మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రకటించారని ఎంఆర్‌టివి గురువారం తెలిపింది. 13మంది విదేశీయులు కూడా ఈ సందర్భంగా విడుదల కానున్నారని వారిని మయన్మార్ నుండి పంపివేస్తారని విడిగా మరో ప్రకటనలో వార్తా సంస్థ తెలిపింది. హత్యలు, అత్యాచారాలు లేదా ఇతర భద్రతా అభియోగాల్లో దోషులుగా తేలిన వారు మినహా మిగిలిన ఖైదీలకు శిక్షలను కూడా తగ్గించారు.

ఇలా విడుదలైన వారిలో ఎవరైనా మళ్ళీ చట్టాన్ని ఉల్లంఘిస్తే వారు తిరిగి తమ అసలు శిక్షా కాలాన్ని పూర్తిగా అనుభవించాల్సి వుంటుందని ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటన పేర్కొంది. ప్రభుత్వాన్ని లేదా మిలటరీని విమర్శిస్తే వారికి మూడేళ్ళపాటు జైలుశిక్ష విధించడం పరిపాటి. చాలా మంది రాజకీయ ఖైదీలు ఇలా జైళ్లకు వచ్చినవారే.

## విమానం హైజాక్‌కు ప్రయాణీకుడి ప్రయత్నం

విమానం గగనతలంలో ఉండగా ఓ దుండుగుడు హైజాక్‌కు ప్రయయత్నించిన ఘటన సెంట్రల్ అమెరికాలోని బెలీజ్‌లో జరిగింది. ట్రాఫిక్ ఎయిర్‌కు చెందిన ఓ చిన్న విమానం (అమెరికా కాలమానం ప్రకారం) గురువారం కొరొజాల్ నుంచి శాన్ పెడ్రోకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ దుండగుడు కత్తితో బెదిరిస్తూ విమానాన్ని హైజాక్ చేయడానికి ప్రయత్నించాడు. విమానాన్ని దేశం బయటకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశాడు. కొంతమంది ప్రయాణికులను గాయపరిచాడు. ఆ సమయంలో విమానంలో 14 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు. దుండగుడి చర్యతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ క్రమంలో విమానంలో ఉన్న మరో ప్రయాణికుడు దుండగుడిని ఆపడానికి తన వద్ద ఉన్న లైసెన్స్‌డ్ తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో దుండగుడు మఅతి చెందినట్లు బెలీజ్ అధికారులు వెల్లడించారు. హైజాక్‌కు యత్నించిన దుండగుడిని అమెరికాకు చెందిన అకిన్యేలా సావా టేలర్‌గా గుర్తించారు. అతడు కత్తిని విమానంలోకి ఎలా తీసుకొచ్చాడన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు బెలీజ్ పోలీసులు వెల్లడించారు. టేలర్‌పై కాల్పులు జరిపిన ప్రయాణికుడిని హీరోగా అభివర్ణించారు. దుండగుడి చర్యతో విమానం రెండు గంటలపాటు గాల్లో గుండ్రంగా చక్కర్లు కొట్టింది. అనంతరం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ప్రయాణీకులంతా ఊపిరిపీల్చుకున్నారు.

## హార్వర్డ్ యూనివర్శిటీపై

### ట్రంప్ యంత్రాంగం కక్షసాధింపు



వాషింగ్టన్ : హార్వర్డ్ యూనివర్శిటీపై ట్రంప్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగింది. ట్రంప్ ప్రభుత్వ డిమాండ్లను తోసిపుచ్చడంతో హార్వర్డ్ యూనివర్శిటీకి సుమారు 230 కోట్ల డాలర్ల ఫెడరల్ నిధులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తాజాగా విదేశీ విద్యార్థుల ప్రవేశ అర్హతను రద్దు చేస్తామని హార్వర్డ్ యూనివర్శిటీని యుఎస్ హెూంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డిహెచ్‌ఎస్) బెదిరించింది. అంతర్జాతీయ విద్యార్థి వీసా కలిగిన వారి చట్టవ్యతిరేక, హింసాత్మక కార్యకలాపాల వివరణాత్మక రికార్డులను ఏప్రిల్ 30లోగా ప్రభుత్వానికి అందించాలని యూనివర్శిటీని హెచ్చరించింది. హార్వర్డ్ యూనివర్శిటీకి 270కోట్ల డాలర్లకు పైగా విలువైన రెండు డిహెచ్‌ఎస్ గ్రాంట్లను రద్దు చేస్తున్నట్లు హెూంల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్) కార్యదర్శి క్రిస్టీ నోయెమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రవాద భావజాలంతో యూనివర్శిటీ పన్ను మినహాయింపు హెూదాను కోల్పోయిందని పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపట్టిన విద్యార్థుల వివరాలు అందించకుంటే స్టూడెంట్ అండ్ ఎక్సేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిపి) అర్హతను కోల్పోవాల్సి వుంటుందని బెదిరిస్తూ క్రిస్టీ నోయెమ్ యూనివర్శిటీకి లేఖను రాశారు. 800,303 డాలర్ల ఇంప్లిమెంటేషన్ సైన్స్ ఫర్ టార్గెటెడ్ వయిలెన్స్ ప్రివిన్షన్ గ్రాంట్, 1,934,902 డాలర్ల బ్లూక్యాంపెయిన్ ప్రోగ్రామ్ ఎవల్యూషన్ అండ్ వయొలెన్స్ అడ్వైజ్‌మెంట్ గ్రాంట్లు రద్దు చేసిన వాటిలో ఉన్నాయని డిహెచ్‌ఎస్ పేర్కొంది.

## రష్యన్ బందీల విడుదలపై పుతిన్ హర్షం



మాస్కో : ఇజ్రాయిల్‌పై 2023 అక్టోబరులో దాడి చేసినప్పుడు బందీలుగా పట్టుబడిన ముగ్గురు రష్యన్లను విడుదల చేసినందుకు హమాస్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు. గాజా నుండి విడుదలై బుధవారం రాత్రి క్రెమ్లిన్ చేరుకున్న రష్యన్ పౌరుడు అలెగ్జాండర్ ట్రుఫనొవ్‌ను, ఆయన కుటుంబ సభ్యులు ఇద్దరిని పుతిన్ స్వాగతించారని ఇంటర్‌ఫాక్స్ వార్తా సంస్థ తెలిపింది. ట్రుఫనొవ్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేశారు. పాలస్తీనియన్లతో, పాలస్తీనాకు చెందిన వివిధ సంస్థలు, సంఘాలతో రష్యా అనేక సంవత్సరాలుగా సాగిస్తున్న సుస్థిర సంబంధాలే ఈనాటి వారి విడుదలకు కారణమని పుతిన్ వ్యాఖ్యానించారు. ఈ మానవతా చర్య తీసుకున్నందుకు హమాస్ రాజకీయ విభాగానికి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పుతిన్ వ్యాఖ్యానించారు. విడుదలైన బందీలతో పుతిన్, రష్యా యూదు నేతలు సమావేశమయ్యారు. ట్రుఫనొవ్, ఆయన తల్లి, అమ్మమ్మ, భార్యలను ఆనాడు కిడ్నాప్ చేసి గాజాకు తీసుకెళ్లారు. కుటుంబ పెద్ద వితాలీ ట్రుఫనొవ్ ఈ దాడిలో మరణించారు. మిగిలిన ముగ్గురు 53రోజుల తర్వాత బందీల మార్పిడిలో భాగంగా చెర నుండి విడుదలయ్యారు. అలెగ్జాండర్ ట్రుఫనొవ్ ఏకంగా 500 రోజులుగా వారి చెరలోనే వుండి ఈ ఏడాది ఫిబ్రవరి 15న విడుదలయ్యారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఆయన విడుదల జరిగింది. ఇజ్రాయిల్‌లో వున్న సెటిలర్లలో పలువురు రష్యన్ పౌరసత్వాన్ని కొనసాగించుకుంటున్నారు. మిగిలినవారి విడుదలకు కూడా తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా పుతిన్ హామీ ఇచ్చారు.

## ట్రంప్ టారిఫ్‌లతో పెరగనున్న ద్రవ్యోల్బణం



చికాగో: ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ట్రంప్ పరిపాలనలో విధాన మార్పులు అమెరికా కేంద్ర బ్యాంకును ఊహించని ప్రమాదంలో పడేశాయని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య యుద్ధం దేశీయ పరిశ్రమలపై కూడా పడనుందని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లపై బుధవారం ఆయన చికాగోలో ప్రసంగించారు. ఇప్పటివరకు ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల పెంపుదల స్థాయి ఊహించిన దానికంటే అధికంగా ఉందని, ఈ సమస్య చుట్టూ కొనసాగుతున్న అనిశ్చితి శాశ్వత ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చని పావెల్ హెచ్చరించారు. ఉపాధిని ప్రోత్సహించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం ఫెడ్ బాధ్యత. కానీ ట్రంప్ సుంకాలు ఆ రెండింటి లక్ష్యాలను ప్రభావితం చేయనున్నాయని అన్నారు. తాజా సమాచారం ప్రకారం.. అమెరికా ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, కానీ మందగించే సూచనలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ యంత్రాంగం నిర్ణయాలు చాలా ప్రాథమిక విధాన మార్పులు, వీటి గురించి ఏవిధంగా ఆలోచించాలో అర్థం కావట్లేదు. టారిఫ్‌లను పెంచుకుంటూ పోతే ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రజలపై కూడా భారం పడనుందని, ఆర్థిక మందగమనం మొదలవుతుందని అన్నారు. అధిక అనిశ్చితి నెలకొనడంతో మార్కెట్లలో అస్థిరతను గుర్తించామని అన్నారు.

# నడ్డా వారసుడి కోసం కసరత్తు



**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాల్సి ఉంది ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి. నూతన అధ్యక్షుడి ఎంపిక పార్టీ సంస్థాగత నిర్మాణానికి కొత్త దిశను ఇవ్వడంతోపాటు రాబోయే శాసనసభ ఎన్నికల వ్యూహంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణ, కర్ణాటకలో సొంతంగా పాగా వేయాలని చూస్తున్న అధిష్ఠానం ఆచితూచి అధ్యక్ష ఎంపికపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సలహాలు సూచనలు ,రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తిచేయనుంది.నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో సంస్థాగత మార్పులు, ఎన్నికల వ్యూహాలపై పెద్ద ప్రభావం చూపవచ్చు. అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఏప్రిల్ సగం గడిచినప్పటికీ ఇంకా ఎన్నిక జరగలేదు. అధ్యక్షుడి ఎంపికలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే నాయకుడికి ప్రాధాన్యత ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన అధ్యక్షుడు వచ్చిన తర్వాత 50 శాతం జాతీయ ప్రధాన కార్యదర్శులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. దీంతో పాటు, కొత్త అధ్యక్షుడి బృందంలో యువ నాయకులకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం నుంచి కొంతమంది నాయకులను పార్టీ సంస్థాగత వ్యవహారాల్లోకి తీసుకునే అవకాశం ఉంది.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పలువురు నాయకుల పేర్లు రేసులో ఉన్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ కుమార్, రఘునందన్ రావు, రామచంద్రరావు, డీకే అరుణ, మురళీధర్ రావు, పాయల శంకర్, చింతల రామచంద్రా రెడ్డి సహ పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జి.కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉండగా కేంద్ర మంత్రిగా బిజీగా ఉండటం వల్ల రాష్ట్రంలో పార్టీని నడిపించేందుకు కొత్త నాయకుడి అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం పరిశీలకులతో అభిప్రాయాలని సేకరించింది. నాయకుల మధ్య అంతర్గత పోటీ, ఫిర్యాదుల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అధిష్టానం ఒకరిని అధ్యక్షుడిగా నిర్ణయించి మెజారిటీ జిల్లా అధ్యక్షులు చేత నామినేట్ చేయించి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి అధికారికంగా అధ్యక్షుడు ప్రకటన పూర్తి చేస్తుంది. అధ్యక్ష పదవి ఎంపిక తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం. అధిష్ఠానం ఈ విషయంలో రెండు మూడు రోజుల్లో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.బీసీ సామాజికవర్గం.. తెలంగాణాలో పాపులారిటీ.. సహా రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలంటే ఈటలరకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేసులో ఉన్న నేతలు సైతం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే అనేక సందర్భాల్లో పక్క పార్టీల నుంచి వచ్చిన వారిని అధ్యక్షులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తమిళనాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. పక్కన ఉన్న ఏపీలో పురంధేశ్వరి, కన్నా లక్ష్మీ నారాయణలను అధ్యక్ష పీఠం ఎక్కించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం ఎవరిని అధ్యక్షుడు చేసినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న పురంధేశ్వరిని మరోసారి కొనసాగించే అవకాశం ఉంది. పురంధేశ్వరి స్థానంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యేలు పార్థ సారధి, సుజనా చౌదరి ముందు వరుసలో ఉన్నారు. సామాజిక సమీకరణాలు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఉండబోతున్నట్లు తెలుస్తోంది

# వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దు



**న్యూఢిల్లీ :** వక్ఫ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ 73 పిటిషన్లు నమోదు కాగా.. గురువారం వరుసగా రెండో రోజూ సుప్రీం కోర్టు వాదనలు వింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరారు. తదుపరి విచారణ వరకు వక్ఫ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపారు. ఈ క్రమంలో.. వక్ఫ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. “వక్ఫ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు. వక్ఫ్, వక్ఫ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి. మరో ఐదు రోజుల్లో రిజైన్డర్ దాఖలు చేయాలి” అని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది.

గత విచారణలో(బుధవారం).. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు

వక్ఫ సవరణ చట్టం మత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగిస్తుంది

ఇది రాజ్యాంగ విరుద్ధమైన చట్టం

వక్ఫ అంటే ఇస్లాం కు అంకితమైంది

కేంద్రప్రభుత్వం తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు

జేపీసీ ద్వారా సంపూర్ణంగా అన్ని వర్గాలతో చర్చలు జరిపాము

వక్ఫ అనేది కేవలం చారిటీకి సంబంధించినది మాత్రమే

హిందూ ధార్మిక సంస్థలను కూడా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి

హిందూయేతర అధికారులు హిందూ ధార్మిక సంస్థలను నిర్వహిస్తున్నారు

వక్ఫ బై యూజర్ ద్వారానే అనేక మసీదులను ఏర్పాటు చేశారు

రిజిస్టర్ చేసుకోవడంలో మసీదులకున్న అభ్యంతరం ఏమిటి

**సుప్రీంకోర్టు సీజేఐ వ్యాఖ్యలు**

సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి వక్ఫ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం..అయితే ఇది దుర్వినియోగమైంది అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి

హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా

పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా ?

హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా

ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ భూమి లోనే ఉందని అంటున్నారు

చారిత్రక , పురావస్తు ఆస్తులను వక్ఫ గా ప్రకటించడానికి వీలు లేదు

కాసేపట్లో వక్ఫ చట్టంపై సుప్రీంకోర్టులో విచారణ

**వక్ఫ పిటిషన్లపై విచారణ వేళ.. హైలైట్స్**

అంతకు ముందు.. వక్ఫ పిటిషన్ల విచారణను లైవ్ టెలికాస్ట్ కోరుతూ సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ లేఖ రాసింది. బుధవారం విచారణ టైంలో కిక్కిరిసిపోయిన కోర్టు హాల్‌లో కనీసం నిలబడటానికి కూడా స్థలం సరిపోలేదని, ఊపిరి ఆడక ఇద్దరు లాయర్లు స్పృహ కోల్పోయారని లేఖలో ప్రస్తావించింది.

**సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం**

హైదరాబాద్: వక్ఫ (సవరణ) బిల్లుపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వైఖరి దేశవ్యాప్తంగా ముస్లింలకు ఊరట కలిగించిందన్నారు. న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం చేసిందన్నారు. వక్ఫ సవరణ చట్టంపై సుప్రీంలో జరిగిన పరిణామాలను స్వాగతిస్తున్నామన్నారు.

అధికారంలోకి రాగానే వక్ఫ చట్టాన్ని అడ్డుకుంటాం. బీహార్‌ను వక్ఫ అల్లర్లతో మరో బెంగాల్(ముర్షిదాబాద్)గా మార్చాలని వాళ్లు(కేంద్రంలోని బీజేపీ) అనుకుంటున్నారు. ఆర్జేడీ నాయకత్వంలో అది అయ్యే పని కాదు అని తేజస్వి యాదవ్ అన్నారు. వక్ఫ చట్టం దేశ ప్రజల మధ్య ఐక్యతను క్రమంగా తుడిచిపెట్టేందుకేనని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వక్ఫ సవరణ చట్టం తెచ్చిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. ఇది ఫెడరలిజాన్ని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘించడమేనని అన్నారాయన. రాజ్యాంగ విరుద్ధమైన ఈ చర్య ద్వారా.. ఆరెస్సెస్, బీజేపీలు వక్ఫ చట్టం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని విమర్శించారు.

**ఇండియా కూటమి.. కలిసి పోరాడుదాం**

రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ సవరణ చట్టం అడ్డుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఇండియా కలిసి రావాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపు ఇచ్చారు. సొంత దేశంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం.. సౌదీ అరేబియా, దుబాయ్ లాంటి పశ్చిమ ఆసియా దేశాల నుంచి ఆతిథ్యం మాత్రం స్వీకరిస్తున్నారని మండిపడ్డారు. ఏకతాటిపైకి వచ్చి వక్ఫ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలు పోరాడాలని ఆమె అంటున్నారు.

## మెహుల్ చోక్సీని భారత్‌కు తరలించేందుకు బెల్జియంతో సంప్రదింపులు జరుపుతున్నాం

పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జియంతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. రూ.13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగశాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు. మరో వైపు 26/11 ముంబయి ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విషయంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాకిస్తాన్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకాలపై మాట్లాడుతూ.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరో వైపు కైలాస్ మానస సరోవర్ యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమవుతుందన్నారు. భారత్–చైనా మధ్య ప్రత్యక్ష విమాన సేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రాయంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవుతాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పాట్లపై పౌర విమానాయాన అధికారులతో సమావేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబంధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బిల్లులో అని అంశాలు భారత్ అంతర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్





ఉజ్వలంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమావేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యూఎస్–ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్–బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

## కే2–18బీ గ్రహంపై జీవం ఆనవాళ్లు




**హైదరాబాద్:** భూమి లాంటి మరో లోకం ఉన్నట్లు ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు గుర్తించారు. భారత సంతతి ఖగోళ శాస్త్రవేత్త ప్రొఫెసర్ నిక్కు మధుసూదన్ ఆధ్వర్యంలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆ విషయాన్ని శోధించారు. మన సౌర కుటుంబానికి అవల ఉన్న కే2–18బీ గ్రహంపై.. జీవం ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భూమి మీద చిన్న చిన్న జీవాలు ఉత్పత్తి చేసే కణాలకు చెందిన సిగ్నల్స్ ఆ గ్రహంపై గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తమ స్టడీలో పేర్కొన్నారు. ద ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్‌లో ఆ పరిశోధన అంశాలను పబ్లిష్ చేశారు. జీవంతో సంబంధం ఉన్న రసాయనాలను ఆ ప్లానెట్‌పై రెండో సారి గుర్తించినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ గ్రహంపై ఉన్న వాతావారణంలో ఆ రసాయనాలు ఉన్నట్లు నిర్ధారించారు. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా ఆ రసాయనాలను గుర్తించారు. అయితే ఆ కెమికల్స్‌పై స్టడీ చేసేందుకు మరింత డేటా అవసరం ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. త్వరలోనే మరింత ఆసక్తికరమైన సమాచారం వస్తుందని ఆశిస్తున్నట్లు పరిశోధకుడు ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. జీవం ఉన్నట్లు చెప్పేందుకు చాలా బలమైన ఆధారం దొరికిందని, అయితే ప్రస్తుతం అందిన సిగ్నల్‌ను ధ్రువీకరించేందుకు మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉన్నట్లు చెప్పారు. కే2–18బీ గ్రహం.. భూమి కన్నా రెండున్నర రెట్ల పెద్ద సైజులో ఉంటుంది. సుమారు 700 ట్రిలియన్ల మైళ్ల దూరంలో ఉంది. అంటే దాదాపు 124 కాంతి సంవత్సరాల దూరం అన్నమాట. ఏ మానవుడు కూడా తన జీవిత కాలంలో అంత దూరం ప్రయాణించలేడని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ గ్రహం ఓ చిన్నపాటి ఎర్రటి సూర్యుడి చుట్టు చక్కర్లు కొడుతోందని, ఆ సూర్యుడి నుంచి వెళ్లిన కాంతిని స్టడీ చేసి అక్కడి వాతావరణంలో భూమిలాంటి రసాయనాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. జీవానికి సంబంధమైన డైమిథైల్ సల్ఫైడ్(డీఎంఎస్), డైమిథైల్ డైసల్ఫైడ్(డీఎండీఎస్) అక్కడి వాతావరణంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. అయితే భూమ్మీద ఈ వాయువులను సముద్ర మొక్కలు, బ్యాక్టీరియా రిలీజ్ చేస్తాయని పేర్కొన్నారు. కానీ కే2–18బీ గ్రహంపై భారీ స్థాయిలో ఆ వాయువులు ఉన్నాయని, ఇది ఆశ్చర్యానికి గురిచేస్తున్న అంశమని ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. భమిమీద ఉన్న వాయువు కన్నా వెయ్యి రెట్లు ఎక్కువగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఇదే పరిశోధన బృందంలో భాగస్వామిగా ఉన్న కార్డిఫ్ యూనివర్సిటీ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ సుబిర్ సర్కార్ కూడా కీలక విషయాన్ని చెప్పారు. కే2–18బీ గ్రహంపై సముద్రం ఉన్నట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోందని, దీంతో అక్కడ జీవం కూడా ఎక్కువే ఉంటుందని అనుమానిస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడే ఎటువంటి విషయాన్ని నిర్ధారించలేమన్నారు. జీవానికి అనువైన వాయువులు ఆ గ్రహంపై ఉన్నాయంటే, ఆ గ్రహంపై ఆ వాయువులు ఎలా పుడుతున్నాయో తెలుసుకోవాల్సి ఉంటుందని ఎడిన్‌బర్గ్ వర్సిటీ ప్రొఫెసర్ క్యాథరిన్ హేమాన్స్ తెలిపారు. డీఎంఎస్, డీఎండీఎస్ వాయువులు.. జీవం లేని వాటి నుంచి కూడా ఉత్పత్తి అవుతాయా లేదా అన్న కోణంలో ఇప్పుడు శాస్త్రవేత్తలు పరీక్షించే పనిలో పడినట్లు తెలుస్తోంది.

## సుప్రీం కోర్టు ‘గడువు’పై ఉపరాష్ట్రపతి హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ:** శాసనసభలు ఆమోదించిన బిల్లులను ఆమోదించడం లేదంటే తిప్పి పంపే విషయంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ ఇటీవల సుప్రీం కోర్టు గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాట్ హాట్ కామెంట్స్ చేశారు. న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించే పరిస్థితి ఉండకూడదంటూ వ్యాఖ్యలు చేశారాయన. రాజ్యసభ ఇంటర్న్స్ 6వ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించే పరిస్థితి ఉండకూడదన్నారు. అదే జరిగితే రాజ్యాంగంలోకి ఆర్టికల్ 142 కింద సుప్రీం కోర్టు తనకున్న ప్రత్యేక అధికారాలను.. ప్రజాస్వామ్య శక్తులపై ఒక అణ్వాయుధాన్నే ప్రయోగించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు నిర్దిష్ట సందర్భాల్లో ఈ అధికారాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం పడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారాయన. తమిళనాడు పెండింగ్ బిల్లుల వ్యవహారంపై ?జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమన్న సర్వోన్నత న్యాయస్థానం.. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పు వెలువడిన తర్వాత తమిళనాడు ప్రభుత్వం 10 పెండింగ్ బిల్లుల్ని చట్టాలుగా ప్రకటించింది. అయితే అటుపై రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలే చేసింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు చెప్పడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ తీర్పుపై కేంద్రం ప్రభుత్వం సమీక్షకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఇదే వేదిక నుంచి.. ఢిల్లీ హైకోర్టు జడ్జి బంగ్లాలో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారంపైనా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. ఘటన జరిగి నెలరోజులు గడుస్తున్నా.. ఎఫ్ఐఆర్ లేకపోవడం, దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేకపోవడం, జడ్జిలకు కలిగే ఉపశమనం గురించీ ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## మార్పు మంచిదే... ఆత్మనే మార్చకూడదు కదా!

‘డూన్’ స్కూల్‌లో బాలబాలికలు కలిసి చదువుకోవడాన్ని (కో%–%ఎడ్యుకే షన్) ప్రవేశపెట్టాలా? ఇది కొత్త ప్రశ్నేం కాదు. 2010లో చివరిసారి దీనిపై చర్చ జరిగింది. అప్పటి రాష్ట్ర పతి ప్రతిభా పాటిల్ స్కూల్ 75వ ఫౌండర్స్ డే కార్యక్రమంలో ఈ అంశం ప్రస్తావించారు. ఆమె ప్రతిపా దన విని మగపిల్లలు ముసిముసిగా నవ్వుకున్నారు. ఈ ఆలోచన వారి గుండెల్లో వెచ్చదనం నింపి వుంటుంది. పెద్దవారికి మాత్రం ఇదేం రుచించలేదు. కేవలం మగపిల్లల కోసం నెలకొల్పిన డూన్ స్కూల్ ఇండియాలోనే ప్రతిష్ఠాత్మక ఆశ్రమ పాఠశాల (బోర్డింగ్ స్కూలు) అని యాజమాన్యం భావిస్తుంది.

# చక్కని ఆరోగ్యం



## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?

ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## పుచ్చకాయ గింజలు పడేస్తున్నారా..?

వేసవి కాలంలో అనేక రకాలైన పండ్లు అందుబాటులో ఉంటాయి. పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో ఎక్కువ మంది తినే పండ్లలో పుచ్చకాయ కూడా ఒకటి. ఇది మన శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంచుతుంది. శారీరక ప్రయోజనాలు మాత్రమే కాదు..మానసిక ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. అయితే, అందరూ పుచ్చకాయ తినేసి దాని విత్తనాలు పడవేస్తుంటారు. కానీ, పుచ్చకాయ లాగే, దాని గింజలు కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ విత్తనాలు పురుషులకు ఒక వరం లాంటివి అంటున్నారు నిపుణులు..పునరుత్పత్తి సంబంధిత సమస్యలకు గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది. పుచ్చకాయ గింజలు తినడం



వల్ల స్పెర్మ్ కౌంట్ పెరగడమే కాకుండా సంతానోత్పత్తి కూడా మెరుగుపడుతుంది. దీనితో పాటు, ఇందులో ఉండే జింక్ స్పెర్మ్ నాణ్యతను పెంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో కేలరీలు చాలా తక్కువ. బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. మరోవైపు, శరీరానికి అవసరమైన రాగి, జింక్, పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ఖనిజాలు , పోషకాలు ఉన్నాయి. దీంతో శరీరంలో

రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ గింజల్లోని మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మీరు జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే, పుచ్చకాయ గింజలను తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పుచ్చకాయ గింజల్లోఅధిక స్థాయి మెగ్నీషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడబడుతుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, జింక్, ఫోలేట్, పొటాషియం, రాగి సహజ మల్టీవిటమిన్‌గా పనిచేస్తాయి. ఈ గింజలను గ్రైండ్ చేసి ముఖానికి రాసుకోవటం వల్ల మీ చర్మం మెరుస్తూ ఉండటమే కాకుండా బ్లాక్ హెడ్స్ కూడా తొలగిపోతాయి. ఇది ముఖానికి మెరుపును తెస్తుంది. పుచ్చకాయ గింజలను ఎండలో ఆరబెట్టి కొద్దిగా వేయిస్తే.. దానిపై తొక్క ఈజీగా వచ్చేస్తుంది. అప్పుడు వాటిని స్టోర్ చేసుకోవచ్చు.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422mg పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు.



అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

## సమ్మర్‌లో పిల్లలకు వచ్చే సమస్యలు

వేసవి తీవ్రతరం అవుతున్న కొద్దీ పిల్లల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడటం ప్రారంభమైంది. ఎండ, చెమట, కలుషిత నీరు, మురికి కలిసి పిల్లలను అనారోగ్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా మూడు వ్యాధులు పిల్లలకు వేసవిలో ఎక్కువగా సంభవించే ప్రమాదం ఉంది. వేసవి తీవ్రతరం అవుతున్న కొద్దీ పిల్లల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడటం ప్రారంభమైంది. ఎండ, చెమట, కలుషిత నీరు, మురికి కలిసి పిల్లలను అనారోగ్యానికి గురి చేస్తుంది.



ముఖ్యంగా మూడు వ్యాధులు పిల్లలకు వేసవిలో ఎక్కువగా సంభవించే ప్రమాదం ఉంది. అందువల్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. ఈ వ్యాధుల గురించి, వాటి నుంచి తప్పించుకోవడానికి సులభమైన మార్గాలను తెలుసుకుందాం. పిల్లలు చాలా సేపు ఎండలో ఆడుకుంటూ లేదా బయటకు వెళితే శరీర ఉష్ణోగ్రత హఠాత్తుగా పెరుగుతుంది. దీనివల్ల వడదెబ్బ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తలనొప్పి, మైకం, అలసట, స్పృహ కోల్పోవడం వంటివి సంభవించవచ్చు.

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలను ఎండలో బయటకు వెళ్లనివ్వకండి. తేలికైన, కాటన్ బట్టలు ధరించేలా చూడండి. తలను కప్పి ఉంచండి. నీరు, నిమ్మరసం లేదా గ్లూకోస్ వంటి ద్రవపదార్థాలు తప్పనిసరిగా తాగించండి. వేసవిలో ఆహారం, పానీయాలు త్వరగా పాడైపోతాయి. అంతేకాకుండా రోడ్డు పక్కన అమ్మే ఐస్‌క్రీమ్ లేదా బహిరంగ నీటి వల్ల కడుపు చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు ఇలాంటి వస్తువులు తినిపిస్తే డయేరియా, కడుపు ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. ఇది కొన్నిసార్లు తీవ్రంగా కూడా మారవచ్చు. పిల్లలకు ఎల్లప్పుడూ ఇంట్లో తాజాగా, శుభ్రంగా ఉన్న ఆహారం ఇవ్వండి. బయటి నీరు లేదా బహిరంగంగా ఐస్‌తో చేసిన వస్తువులను ఎట్టి పరిస్థితిలో ఇవ్వకండి. చేతులు కడుక్కోవడం అలవాటు చేయండి. ముఖ్యంగా ఆహారం తినే ముందు, వాష్‌రూమ్ నుంచి వచ్చిన తర్వాత చేతులు కడగండి. వేసవిలో పిల్లలకు టైఫాయిడ్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో కలుషిత నీరు, బాసి ఆహారం వల్ల బ్యాక్టీరియా సంక్రమణం జరుగుతుంది. దీనివల్ల టైఫాయిడ్ వస్తుంది.

ఈ వ్యాధిలో జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. ఒకవేళ పిల్లలలో 3 రోజుల కంటే ఎక్కువ ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించండి. రిపోర్ట్ పాజిటివ్ వస్తే వెంటనే వైద్యుడి సలహా తీసుకోండి. పిల్లలను ఎక్కువగా హైడ్రేటెడ్‌గా ఉంచండి. వారికి నీరు తాగించండి. ఇంటి ఆహారం, శుభ్రతను సరిగ్గా జాగ్రత్తగా చూసుకోండి. బాసి ఆహారం, మురికి నీరు తాగడానికి ఇవ్వకండి. అలసట, తీవ్ర జ్వరం, మైకం లేదా వాంతులు వంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

## బరువు తగ్గాలని చూస్తున్నారా?



కరివేపాకును చాలా మంది కూరల్లోకి ఉపయోగిస్తారు. కానీ ఆయుర్వేద దృక్కోణం నుంచి దీనికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. కరివేపాకును చాలా మంది కూరల్లోకి ఉపయోగిస్తారు. కానీ ఆయుర్వేద దృక్కోణం నుంచి దీనికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్స్ శరీరంలో కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది జీవక్రియ (మెటబాలిజం)ను వేగవంతం చేస్తుంది. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు కరిగిపోతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల కడుపు కొవ్వు తగ్గుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కరివేపాకులో అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది శరీరం నుంచి హానికరమైన కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. కరివేపాకు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి లాభదాయకం. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి లక్షణాలు కడుపులో గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది కాలేయాన్ని డిటాక్స్‌పై చేస్తుంది. ఆహారాన్ని బాగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కరివేపాకులో విటమిన్ A, C పుష్కలంగా ఉంటాయి, ఇవి కళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. దీనిని తీసుకోవడం వల్ల కంటి చూపును మెరుగుపరచవచ్చు. ఇది కంటిశుక్లం (మోతియబిందు) చికిత్సలో ప్రభావవంతంగా ఉంటుంది. కరివేపాకులో యాంటీ-బాక్టీరియల్, యాంటీ-ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, గ్రుడ్డిమచ్చలు, చర్మంపై మచ్చల వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి.

## ఈ ఎర్రటి పండ్లు తింటే

### బరువు తగ్గి నాజుగ్గా అవుతారు..!



స్ట్రాబెర్రీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అధిక బరువు తగ్గడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం.. ఎందుకంటే ఇది ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. స్ట్రాబెరీలు తీసుకోవడం వల్ల ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే బరువు సులభంగా తగ్గిపోతారు. వెయిట్ లాస్ జర్నీలో ఉన్న వాళ్ళు తినాలి. అంతేకాదు ఎండ కాలం ఈ పండు తీసుకోవడం వల్ల మంచి హైడ్రేషన్ అందిస్తుంది. ఇది మెటబాలిజం రేటును కూడా పెంచుతుంది. మన శరీరానికి తగిన హైడ్రేషన్ అందిస్తుంది. స్ట్రాబెర్రీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అధిక బరువు తగ్గడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం.. ఎందుకంటే ఇది ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. బరువు తగ్గించే ఆహారం కోసం స్ట్రాబెర్రీలను తీసుకోవడం బెస్ట్ చాయిస్ అంటున్నారు నిపుణులు. స్ట్రాబెర్రీలు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షిస్తాయి. స్ట్రాబెర్రీలలోని యాంటీఆక్సిడెంట్లు, ఆంథోసైనిన్లు, ఎలాజిక్ ఆమ్లం వంటివి ఈ హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కేలరీలను బర్న్ చేయడానికి మరింత అనుకూలంగా చేస్తాయి. స్ట్రాబెరీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది సెల్ డామేజ్ కాకుండా కాపాడుతుంది. ఈ పండు క్యాలరీలు బర్న్ చేసే కెపాసిటీ కలిగి ఉంది. అంతేకాదు రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుతుంది గ్లైసెమిక్ సూచీ తక్కువగా ఉంటుంది. స్ట్రాబెర్రీలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి. ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## నిమ్మకాయ తొక్కల ప్రయోజనాలు..

నిమ్మకాయలు మనం పులిహోర చేసుకోవడానికి, సోడా లలో, షర్బత్ లలో.. ఇలా రకరకాలుగా ఫుడ్ లో వాడుతుంటాము. నిమ్మకాయలు మనం పులుపు కోసం వాడుతుంటాము. అయితే నిమ్మకాయలు వాడినప్పుడు మనం అందరం వాటి తొక్కలు పడేస్తుంటాము. కానీ నిమ్మకాయ తొక్కలను ఉపయోగించి మనం ఇంటిని ఎంతో సువాసనభరితంగా మరియు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలతో కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. లినిమ్మకాయ తొక్కలతో మనం రూమ్ ఫ్రెషనర్ ను తయారుచేసుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలను కొన్నింటిని కుండలో వేసి వాటికి కొద్దిగా రోజ్ మేరీ నూనె లేదా ఆ చెట్టు యొక్క చిన్న బెరడు ముక్కను వేయాలి. ఆ తరువాత దానిని కాసేపు స్టవ్ మీద పెట్టి వేడి చేయాలి. అప్పుడు మనకు దాని నుండి మంచి సువాసన అనేది వెలువడుతుంది.



నిమ్మకాయ తొక్కలను బాగా ఎండబెట్టాలి. అవి బాగా ఎండిన తరువాత వాటిని పొడి చేయాలి. ఆ పొడిని చిన్న చిన్న సంచులలో వేసి మన ఇంటి మూలల్లో పెడితే మంచి సువాసన వస్తుంది. ఇలా నిమ్మకాయ తొక్కలతో రూమ్ ఫ్రెషనర్ ను రెండు విధాలుగా తయారుచేసుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలలో ఆమ్ల యాంటీ-బ్యాక్టీరియా లక్షణాలు ఉంటాయి కాబట్టి దీనిని క్లీనింగ్ స్ప్రే గా ఉపయోగించుకోవచ్చు. దాని కొరకు నిమ్మకాయ తొక్కలను, వైట్ వెనిగర్ ను ఒక కూజా లో వేసి రెండు వారాల పాటు ఉంచాలి. అలా ఉంచడం వలన అది ఒక క్లీనింగ్ స్ప్రే గా తయారవుతుంది. దీనిని ఒక ఖాళీ స్ప్రే బాటిల్ లో పోసుకొని సగం నీరు కలుపుకొని స్టీల్, గాజు వంటి వస్తువులు క్లీన్ చేసుకోవడానికి స్ప్రే గా వాడుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలకు నీళ్లను కలిపి మైక్రో ఒవేన్ లో మూడు నిముషాలు ఉంచితే దానిలో మరకలు అన్నీ పోతాయి. నిమ్మకాయ తొక్కలను బాగా ఎండబెట్టి పొడి చేసుకుంటే దానిని మనం వంటకాలలో కూడా ఉపయోగించుకోవచ్చు. సలాడ్లు, ఉడికించిన కూరగాయలలో చల్లుకుంటే రుచి బాగుంటుంది.

# సినిమా



## చిరంజీవి, బాలకృష్ణతో ఇక సినిమాలు చేయను

స్టార్ హీరోల సరసన కథానాయికగా నటిస్తూనే అడపాదడపా లేడి ఓరియెంటెడ్ చిత్రాలలో నటించి లేడి సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకుంది విజయశాంతి. అప్పట్లో స్టార్ హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. యాక్షన్ సినిమాలకి కేరాఫ్ అడ్రెస్‌గా కూడా మారింది. తెరపై ఖాకీ పాత్రలకే వన్నె తీసుకొచ్చిన విజయశాంతి యాక్షన్ సన్నివేశాల కోసం ఎలాండి డూప్ లేకుండా నటించేవారు. ఆమె వయసు 60కి సమీపిస్తున్నా కూడా అడపాదడపా సినిమాలలో నటిస్తూ మెప్పిస్తుంది. ఆ మధ్య మహేష్ బాబుతో సరిలేరు నీకెవ్వరు చిత్రంలో నటించిన విజయశాంతి ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రంలో నటించింది. కల్యాణ్ రామ్ హీరోగా నటించిన ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విజయశాంతి తన కెరీర్‌లో ఎక్కువగా మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణలతో కలిసి నటించింది. వీరి కాంబోలో వచ్చిన చాలా చిత్రాలు సూపర్ హిట్‌గా కూడా నిలిచాయి. అయితే ఇప్పుడు తిరిగి బాలకృష్ణ, చిరంజీవిలతో కలిసి నటించే ఛాన్స్ ఉందా అనే ప్రశ్న విజయశాంతికి ఎదురు కాగా, ఇకపై తాను వారితో సినిమాలు చేయనని సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఎమ్మెల్సీగా ఎంపికైన నేపథ్యంలో బాధ్యతలు పెరిగాయి. ప్రజా కార్యక్రమాలతో బిజీగా ఉంటాం కాబట్టి మున్ముందు సినిమాలు చేసే అవకాశం ఉండదు. ఇక చిరంజీవి,బాలకృష్ణలతో నటించే అవకాశమే లేదు అని తేల్చేసింది లేడి సూపర్ స్టార్. విజయశాంతి.. చిరంజీవి కాంబోలో వచ్చిన గ్యాంగ్ లీడర్, యముడికి మొగుడు, స్వయం ఖుషి, పసివాడి ప్రాణం, కొండవీటి దొంగ, కొండవీటి రాజా, మెకానిక్ అల్లుడు, అత్తకు యముడు అమ్మాయికి మొగుడు, మహానగరంలో మాయగాడు, స్టూవర్ట్ పురం పోలీస్ స్టేషన్, రుద్రవీణ, మంచి దొంగ, సంఘర్షణ, దేవాంతకుడు, చాణక్య శపథం, యుద్ధభూమి, ధైర్యవంతుడు, ఛాలెంజ్, చిరంజీవి, ధర్మయుద్ధం చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఇక విజయశాంతి.. బాలయ్య కాంబోలో రౌడీ ఇన్స్‌పెక్టర్, లారీ డ్రైవర్, ముద్దుల మావయ్య, నిప్పురవ్వ, భార్గవ రాముడు, మువ్వ గోపాలుడు, అపూర్వ సహోదరులు, ముద్దుల కృష్ణయ్య, సాహస సామ్రాట్, భానుమతి గారి మొగుడు, ముద్దుల మేనల్లుడు, భలే దొంగ, ఇన్స్ పెక్టర్ ప్రతాప్, తల్లి తండ్రులు, దేశోద్ధారకుడు, పట్టాభిషేకం, రౌడీ రాణి, కథానాయకుడు, సంఘర్ష్ వంటి సినిమాలు రాగా, ఇందులో చాలా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. మున్ముందు తాను సినిమాలు చేయనని విజయశాంతి స్టేట్ మెంట్ ఇవ్వడంతో అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రమే విజయశాంతికి చివరి చిత్రం అవుతుందా అనేది చూడాలి.



## రెడ్ - వైట్ డ్రెస్‌లో బీచ్‌లో పిచ్చెక్కిస్తున్న కేట్ శర్మ..



## డబ్బులు అవసరం అంటే డైరెక్ట్‌గా అడుగుతా మంచు లక్ష్మీ ట్వీట్

టాలీవుడ్ నటి, మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్ గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ వాటిని ఎవరూ నమ్మవద్దని అభిమానులను, సన్నిహితులను కోరింది. తనకు డబ్బులు అవసరమైతే డైరెక్ట్‌గా అడుగుతానని తెలిపింది. సోషల్ మీడియాలో ఎవరినీ నేను డబ్బులు అడగనని ట్వీట్ చేసింది. ఇలాంటి వాటి పట్ల దయచేసి అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా వెల్లడించింది. కాగా.. మంచు లక్ష్మీ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీకి సంబంధించిన పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో అప్రమత్తమైన మంచు లక్ష్మీ వెంటనే ట్విటర్ ద్వారా అభిమానులను, సన్నిహితులను అలర్ట్ చేస్తూ ట్వీట్ చేసింది. కాగా.. మంచు లక్ష్మీ ఇటీవలే హైదరాబాద్‌లో గ్రాండ్ ఫ్యాషన్ షో నిర్వహించింది. టీచ్ ఫర్ ఛేంజ్ పేరిట నిర్వహించిన ఈ ఈవెంట్‌లో పలువురు టాలీవుడ్ సినీతారలు హాజరైన సందడి చేశారు. ఆమె తమ్ముడు మంచు మనోజ్ సైతం ఈవెంట్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరలైన సంగతి తెలిసిందే.



## వింటేజ్ కనెక్టివిటీతో అందరికీ కనెక్ట్ అయ్యే చిత్రం 'మధురం'

ఆచార్య, ఆర్ఆర్ఆర్ వంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి 'మధురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వంలో వస్తున్న మధురం సినిమాలో వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్మెంట్‌బ్యానర్‌పై యం.బంగార్రాజు నిర్మించారు. 'ఏ మెమొరబుల్ లవ్' ట్యాగ్‌లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలు పంచుకున్నారు. "చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత 'ఆచార్య' షూటింగ్ టైమ్‌లో చిరంజీవితో మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో 'మధురం' చిత్రంలో హీరోగా మారా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్లు మాత్రమే తాగాను." అని ఉదయ్ రాజ్ తెలిపాడు. " డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం. హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాలనుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు." అని పేర్కొన్నాడు. " నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. నగరంలో భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, ఫిలింనగర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నార్సింగి, కోకాపేట్, కోఠి, నాంపల్లి, అబిడ్స్ దిల్‌సుఖ్‌నగర్, రాజేంద్రనగర్, అంబర్‌పేట్, ఉప్పల్, సికింద్రాబాద్, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో దంచికొడుతుంది. పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం ఎండలు, సాయంత్రానికి వర్షాలు.. ఈదురుగాలులు, వడగళ్ల వానలతో జనం పరేషాన్ అవుతున్నారు. ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి మరత్వాడ, అంతర్గత కర్ణాటక, రాయలసీయ, తమిళనాడు మీదుగా గల్ఫ్ మన్నార్ వరకు సముద్ర మట్టం మీదగా ద్రోణి కొనసాగుతోంది. రాష్ట్రంలో దక్షిణ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. క్యములోనింబస్ మేఘాలు కమ్ముకొని అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కి.మీతో వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. రాష్ట్రంలో కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్,



హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసి అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వచ్చే మూడు, నాలుగు రోజులు అధిక ఎండలు నమోదయ్యే అవకాశం ఉందని పలు ఉత్తర, ఈశాన్య జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూలు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామి

-మొదటిపేజీ తరువాయి

ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు. తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్.. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూర్చనుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సీఎం రేవంత్ అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో



ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందన్నారు.
కాగా, టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. నెయిసా నెట్? వర్క్? ఏఐ-ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ, నిర్దిష్ట ఏఐ కంప్యూటర్ సొల్యూషన్స్ అందించటంపై ఈ కంపెనీ దృష్టి సారిస్తుంది.

# మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి

-మొదటిపేజీ తరువాయి

జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.
రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు.

**చాప కింద నీరులా విస్తరిస్తోంది..**

మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు.

**గెలుపు కోసం కుట్రలు..**

ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు.

**హైదరాబాద్‌ను రక్షించాలి..**



ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీలో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరుకైన రోడ్లు సైతం నిర్మించారన్నారు.

**జీహెచ్ఎంసీ పరిస్థితి దారుణం..**

జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టుబడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మా దాన్ని అరికట్టడంతోపాటు సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు.

**హైటెక్ సిటీ ఒక్కటే కాదు..**

హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీనే కాదన్నారు. అంబర్ పేట్,సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి,సోమాజిగూడ,ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## వారు బెయిల్ తెచ్చుకున్న నిందితులు



**హైదరాబాద్:** డూప్లికేట్ గాంధీ కుటుంబానికి భారతీయ చట్టాలు వర్తించవా?, రాజ్యాంగానికి అతీతులని అనుకుంటున్నారా?, నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేసేందుకు డూప్లికేట్ గాంధీ కుటుంబం చేసిన కుట్ర' అంటూ కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. యూపీఏ హయాంలోనే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ. ఇందులో బీజేపీ, మోదీ పాత్ర ఏముంది?, కాంగ్రెస్ కార్యకర్తలారా....నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీ వాటా ఉంది. మీరు ధర్నా చేయాల్సింది.... టెన్ జన్ పథ్ సోనియా ఇంటి ముందు. తప్పు చేస్తే సోనియా సహా అందరూ జైలుకు వెళ్లక తప్పదు. రాహుల్ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఫోర్త్ సిటీకి చెందిన 50 వేల కోట్ల ఆస్తులను కాజేసే కుట్ర. సుబ్రమణ్యస్వామి కేసులతో బీజేపీకి ఏం సంబంధం?, బూతులు మాట్లాడితే చప్పట్లు కొడుతుంటే నివారించాల్సింది పోయి సమర్థిస్తారా?, దావోస్ పెట్టుబడులు ఎటు పోయాయ్?...జపాన్ పర్యటన కూడా అంతే. కాంగ్రెస్, బీఆర్ఎస్ జాన్ జబ్బలు.... బీఆర్ఎస్ అవినీతి కేసులన్నీ నీరుగార్చడమే నిదర్శనం.విద్యుత్ కొనుగోళ్ల స్కాంపై నివేదిక ఇచ్చినా కేసీఆర్ కు కనీసం నోటీసు ఎందుకు ఇవ్వలేదు?, బెంగాల్ తరహా పరిస్థితులు తెలంగాణలో వచ్చే ప్రమాదముంది. దీనికి ముమ్మాటికీ కారణం రేవంత్ రెడ్డి కాబోతున్నరు. రేవంత్ ఆర్థిక సహకారంతోనే వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ ఆందోళన చేస్తోంది. దీనిని అడ్డుకోకపోతే జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించక తప్పదు' అని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు.. నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్ :** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 'మీకు ఒక పార్టీ అండ కావాలి.. ఇప్పుడు ఎవరు ప్రేమ కావాలి?'

-మొదటిపేజీ తరువాయి

అని నిలదీశారు. కిషన్ రెడ్డి.. ఒక కిస్మత్ రెడ్డి అంటూ సెటైర్లు వేశారు మహేష్ కుమార్‌గౌడ్, హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బలం లేకపోయినా పోటీకి దిగడాన్ని తప్పుబట్టారు. బలం లేనప్పుడు పోటీకి దిగి మిగతా పార్టీలపై ఎందుకు విమర్శలు చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. 'ప్రతీ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ అండతో గెలుస్తారు. కిషన్ రెడ్డి రాజకీయ జీవితంలో తెలంగాణ కు పైసా రూపాయి లాభం అయినా జరిగిందా?, ముస్లిం, మజ్లీస్ తప్ప కిషన్ రెడ్డి నుంచి మరో మాట రాదు. బలం లేకున్నా ఏ ఉద్దేశ్యంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసింది. ఎవరి ప్రేమ కోసం బీజేపీ ఎదురు చూస్తుంది. మాకు బలం లేదు కాబట్టే పోటీ చేయలేదని మేము ప్రకటించాం. బీజేపీ, బిఆర్ఎస్ మధ్య ప్రేమ చిగురించింది'అంటూ ధ్వజమెత్తారు.ఏరోజైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేసారా?, పూర్వ కాలంలో కిషన్ రెడ్డి, ఓవైసీ అన్నదమ్ములు అయ్యి ఉంటారు. రజాకార్ల అంటె కిషన్ రెడ్డికి ప్రేమ ఎందుకు?, ... పదే పదే రజాకార్ల ప్రస్తావన కిషన్ రెడ్డి ఎందుకు తెస్తున్నారు. రేషన్ బియ్యంలో కేంద్ర వాటా ఎంతో బండి సంజయ్ కి తెలుసా?, ఇతర రాష్ట్రాలలో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సంజయ్ సమాధానం చెప్పాలి' అని ప్రశ్నించారు మహేష్ కుమార్ గౌడ్

## బీజేపీలో మరోసారి బయటపడ్డ అసంతృప్తి

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి బయటపడింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరుగుతున్న సమావేశానికి ఎమ్మెల్యే రాజాసింగ్ డుమ్మాకొట్టారు. నగరంలోని బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్ రాకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతోంది. కాగా.. కొద్ది రోజులుగా కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య తీవ్ర స్థాయిలో విబేధాలు నడుస్తున్నట్లుగా పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీ జాతీయ సమైక్యత కోసం పాటుపడుతున్న పార్టీ. అన్ని కులాలకు, వర్గాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇచ్చే పార్టీ. అటువంటి బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాజకీయాలు నడుస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రతీ ఒక్క వర్గాన్ని, ప్రతీఒక్క నేతను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, అయితే రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొద్దిమందికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని, కొద్ది సంవత్సరాలుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని, వారిని తక్షణమే పార్టీ నుంచి బయటకు పంపిస్తే తప్ప బీజేపీ రాష్ట్రంలో మనుగడ లేదు అని కొద్దిరోజులుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థిని ఎంపిక చేసే సమయంలో కూడా రాజాసింగ్ తన అభిప్రాయాన్ని రాష్ట్ర నాయకత్వానికి బాహాటంగానే వ్యక్తపరిచారు. ఈ అభ్యర్థిత్వాన్ని ఆమోదించబోమని, బీసీలకు అవకాశం ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం ఇవ్వాలని రాజాసింగ్ విమర్శలు గుప్పించారు. అయితే బండి సంజయ్ కలుగుజేసుకుని రాజాసింగ్‌కు సముదాయించే ప్రయత్నం చేశారు. హనుమాన్ జయంతి రోజున ప్రత్యేకంగా రాజాసింగ్‌తో మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం తరపు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పూర్తిస్థాయిలో ప్రాధాన్యత ఇచ్చే బాధ్యత తనది అంటూ బండిసంజయ్ భరోసా ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే రోజు హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అంతా కలిసే పనిచేస్తామని, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తామని మీడియా సమావేశంలో రాజాసింగ్ చెప్పారు కూడా. కానీ ఈరోజు బేగంపేటలోని హరితప్లాజాలో జరుగుతున్న హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక సమావేశానికి రాజాసింగ్ మరోసారి దూరంగా ఉన్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.